ప్రభాత
# కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 26 డిసెంబర్ 2025

## క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న టిడిపి యువ నేత

**బద్వేలు, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

బద్వేల్ పట్టణం సిద్ధవటం రోడ్డులోని సీఎస్ఐ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కె. రితేష్ కుమార్ రెడ్డి , ఆర్డీఓ శ్రీ చంద్రమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసుప్రభువు దీవెనలతో ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు వెంగల రెడ్డి, టిడిపి నాయకులు తుడిమెల్ల వెంకటసుబ్బయ్య, చర్చి పాస్టర్లు, క్రైస్తవ పెద్దలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హత్యను ఆత్మహత్యగా సృష్టించే ప్రయత్నం..

**ముద్దనూరు,డిసెంబర్ 25 ప్రభాతవార్త:**



తొండూరు మండలానికి చెందిన పైడిపల్లె కిషోర్ అనే వ్యక్తి ఈ ఏడాది జులై 20వ తేదీన ముద్దనూరుమండల పరిధిలోని చెన్నారెడ్డి పల్లె గ్రామ సమీపాన రైల్వే అండర్ బ్రిడ్జి క్రింద రైల్వే పట్టాలపై ఆత్మహత్య ప్రయత్నించి మృతి చెందినట్లు ముద్దాయిలు సృష్టించే ప్రయత్నం చేసిన ఘటన చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల విచారణలో భాగంగా గురువారం మృతుడు ఇతర మహిళతో అక్రమ సంబంధం కారణంగా సదరు మహిళ భర్త కిరాయి హంతకులతో హత్య చేపించి రైలు పట్టాలపై పడేసినట్లు పోలీసుల విచారణలో తేలడంతో నలుగురు ముద్దాయిలను అదుపులోకి తీసుకొని గురువారం కడప రైల్వే సీఐ సుధాకర్ రెడ్డి, ఎస్సై భాస్కర్ రెడ్డి, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ బృందం, ముద్దనూరు జమ్మలమడుగు ఘాట్ రోడ్ లోని జగనన్న కాలనీ సమీపాన సంఘటన ప్రదేశాన్ని పరిశీలించి ఆధారాలను సేకరించినట్లు తెలిపారు.

# క్లైమాక్స్‌కు చేరిన రాజంపేట జిల్లా కేంద్ర ఉద్యమం



రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించాలని జల దీక్షలో జేఏసీ నేతలు



వైసిపి 20వ రోజు దీక్షలో ఎమ్మెల్యే అమర్నారెడ్డి, వైస్ చైర్మన్ మర్రి రవి కుమార్

**రాజంపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

కొత్త జిల్లా కేంద్రాల ఏర్పాటు, జిల్లాల పునర్విభజన, అభ్యంతరాల గడువు ముగిసిన నేపథ్యంలో రాజంపేట జిల్లా కేంద్ర సాధన ఉద్యమం క్లైమాక్స్కు చేరింది. ప్రజల అభ్యంతరాలపై మంత్రివర్గ ఉప సంఘం ప్రభుత్వానికి నివేదిస్తోంది. ఆయా నియోజకవర్గాల నేతలు కూడా మంత్రివర్గ ఉప సంఘంలోని సభ్యులతో పాటు, ముఖ్యమంత్రిని కలిసి తమ నియోజకవర్గంలో పరిస్థితులు ప్రజల మనోభావాలు ఆకాంక్షలను వివరిస్తున్నారు. ఈనెల 29న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం తేటతెల్లం కానుంది. నూతన సంవత్సరం నాటికి ఫైనల్ గెజిట్ నోటిఫికేషన్ ప్రభుత్వం ప్రకటించే అవకాశం కూడా ఉంది. రాజంపేటలో జిల్లా కేంద్ర సాధన కోసం అటు జేఏసీ, ఇటు వైసిపి చేపట్టిన నిరాహార దీక్షలు 20వరోజుకు చేరాయి. గురువారం జేఏసీ దీక్షలలో చెర్లోపల్లె, గుండ్లూరు గ్రామాల నేతలు కూర్చున్నారు. వారికి సాయంత్రం జేఏసీ నేతలు నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. మరోవైపు జేఏసీ నేతలు చెయ్యేరు నదిలో గుండ్లూరు వద్ద జలదీక్ష చేపట్టి ప్రభుత్వానికి తమ నిరసన వ్యక్తం చేశారు. రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. వైకాపా హయాంలో జరిగిన తప్పును సరిదిద్దీ రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరారు. జల దీక్షలో జేఏసీ నేతలు ప్రభాకర్ నాయుడు, పూల భాస్కర్, డాక్టర్ నవీన్, ఎద్దుల విజయసాగర్ ,నంద కిషోర్ గౌడ్, రెడ్డియ్య నాయుడు, ఉద్దండం సుబ్రహ్మణ్యంతో పాటు పలువురు నేతలు, ప్రజలు పాల్గొన్నారు. మరోవైపు 20 రోజు వైసీపీ దీక్షలలో ఎమ్మెల్యే ఆకేపాటి అమ్మనారెడ్డి పాల్గొని నిరాహార దీక్షలకు సంఘీభావం ప్రకటించారు. సిసింద్రీభంగా నిరాహార దీక్షలకు నాయకత్వం వహిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవికుమార్ మాట్లాడుతూ ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం రాజంపేటలో జిల్లా కేంద్రంగా ప్రకటించి ప్రజల మనోభావాలను, ఆకాంక్షలకు న్యాయం చేయాలని కోరారు.16వ రోజు జేఏసీ దీక్షల విరమింప చేసే కార్యక్రమంలో జాక్ కన్వీనర్ తరిగోపుల లక్ష్మీనారాయణ, చల్లా సుధాకర్,దగ్గుపాటి శ్రీనివాసులు, సుబ్బనరసయ్య, మండల పార్టీ అధ్యక్షులు మేడికొండు రవి కుమార్ నాయుడు,జిల్లా మహిళా అధ్యక్ష రాలు అనసూయమ్మ, మాజీ అధ్యక్షుడు సుబ్రమణ్యం నాయుడు, ఎస్సీ సెల్ నాయకులు మందా శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద ఎత్తున గంజాయి స్వాధీనం

### ఏడు మంది నిందితుల అరెస్టు

**రాజంపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



వివరాలు వెల్లడిస్తున్న మన్నూరు సీఐ

ఓ డాబా కేంద్రంగా గంజాయి విక్రయించే ముఠాను మల్లూరు పోలీసులు గుట్టు రట్టు చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి తెచ్చి స్థానికంగానూ, లారీల డ్రైవర్ల ద్వారాను సరఫరా చేసేవారు. మన్నూరు సీఐ జే.ప్రసాద్ బాబు వివరాల మేరకు సమాచారం ఇలాఉంది. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా గంజాయి పై జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. అందులో భాగంగా మన్నూరు పోలీసులు అప్రమత్తమయ్యారు. గంజాయి తాగే వారిపై, విక్రయించే వారిపై నిఘా పెట్టారు. రాజంపేట, పుల్లంపేట మండలాల్లో గంజాయి సరఫరా అవుతుందని తెలిసింది. బోయినపల్లిలో ఓచోట గుంపులు గుంపులుగా యువకులు ఉన్నారని సీఐ కి సమాచారం అందింది. సిబ్బందితో కలిసి దాడి చేశారు. అక్కడ గంజాయి విక్రయించే వారు దొరికారు. 10 కేజీల గంజాయి దొరికింది. తిరుపతి జిల్లా వడమాల పేట కు సమీపంలో డాబాలో గంజాయి కేంద్రంగా సరఫరా అవుతుందని బయటపడింది. బీహార్ కు చెందిన రంజిత్ కుమార్ మహదేవ చౌదరి డాబాలో పనిచేస్తూ గంజాయి ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించి సరఫరా చేసేవారు. స్థానికంగానూ, డాబాకు వచ్చే డ్రైవర్లకు విక్రయించేవారు. పోలీసుల దాడిలో వీరిద్దరితో పాటు వడమాల పేట మండలం లక్ష్మీపురం కు చెందిన రావెళ్ల కృష్ణమోహన్ ,రైల్వే కోడూరు మండలం సమతా నగర్ కు చెందిన మాడగడపాల దియా, పుల్లంపేట చెందిన దాసరి అరుణ్, దలవాయిపల్లి చెందిన కట్టే ప్రవీణ్ కుమార్ రెడ్డి, రాజంపేట మండలం ఇసుకపల్లి రోడ్ లో లక్ష్మీపురంలో నివాసం ఉంటున్న పిడుగు అజయ్ లను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి ఆరు సెల్ఫోన్లు, మూడువేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు వివరించారు.

# క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న వైఎస్ జగన్ , కుటుంబ సభ్యులు

**పులివెందుల డిసెంబర్ 25 ప్రభాత వార్త :**

పట్టణంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. గురువారం క్రిస్మస్ సందర్భంగా పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో 8.45 గంటల నుండి 11.00 గంటల వరకు తల్లి వైయస్ విజయలక్ష్మి , సతీమణి వైయస్ భారతి మరియు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ,తల్లి విజయమ్మతో కలిసి కేక్ కట్ చేసి రాష్ట్ర ప్రజలకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సత్య పథము వైపు నడవాలని, కరుణామయుని ఆశీస్సులు అందరికీ అందాలన్నారు. చర్చ్ నందు తన వద్దకు వచ్చిన చిన్నారులను మహిళలను అప్యాయంగా పలకరించారు. జగన్ మోహన్ రెడ్డిని కలిసేందుకు జిల్లా చుట్టూ పక్కల నుంచి అబిమానులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. చర్చ్ ప్రాంగణం అంత జన సందోహంలో నిండి పోయింది. అందరిని అప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్ రెడ్డి, అంజాద్ భాష,





కోరుముట్ల శ్రీనివాసులు, వైయస్ కుటుంబ సభ్యులు వైఎస్ ప్రకాష్ రెడ్డి, వైఎస్ మనోహర్ రెడ్డి, వైయస్ మదన్ మోహన్ రెడ్డి, వైఎస్ ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, ప్రజాప్రతినిధులు, చర్చి పాస్టర్స్ పాల్గొన్నారు.

### ముగిసిన జగన్ మూడు రోజుల పర్యటన

పులివెందులలో ఈనెల 23 నుంచి 25 వ తేదీ వరకు జరిగిన మూడు పర్యటనల నేటితో ముగిసింది.24 వ తేదీ చలి జ్వరంకు పరిమితం అవ్వడంతో ఎటువంటి సమీక్షలు జరగలేదు. జ్వరం నుంచి కోలుకున్న జగన్ గురువారం సిఎస్ఐ చర్చి నందు క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొని కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి అనంతరం ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపి రోడ్డు మార్గాన భాకరాపురం హెలిపాడ్ కు చేరుకుని అక్కడి నుంచి హెలకాప్టర్ లో బెంగళూరు కి బయలు దేరారు. దీనితో జగన్ పులివెందుల పర్యటన ముగిసింది.

## ద్వేషించే వారిని సైతం ప్రేమించాలి

### మానవాళికి ఏసుక్రీస్తు సందేశం : టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్ రాజు

**రాజంపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



చర్చిలో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న జగన్మోహన్ రాజు

క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, సోదర భావం, త్యాగం వంటి విలువలను సమాజానికి గుర్తు చేస్తుందని టిడిపి అసెంబ్లీ ఇన్చార్జి జగన్మోహన్ రాజు అన్నారు. గురువారం మండలంలోని గాలివారిపల్లె చర్చిలో క్రిస్మస్ వేడుకలలో జగన్ మోహన్ రాజు పాల్గొన్నారు. క్రైస్తవ సోదరుల మధ్య క్రిస్మస్ కేకు ఆయన కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వేషించే వారిని సైతం ప్రేమించాలనీ, మానవాళికి ఏసుక్రీస్తు ఇచ్చిన సందేశమీదే అన్నారు. ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించడానికి ఏసుప్రభు జన్మించారనీ పేర్కొన్నారు. రాజంపేట నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు ఒకటిగా ఉంటూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని చమర్తి జగన్ మోహన్ రాజు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక టిడిపినేత కళాధర్, చర్చి పాస్టర్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రజల భద్రతకు విజిబుల్ పోలీసింగ్

**కడప క్రైం, డిసెంబరు 25, ప్రభాతవార్త:**



జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పోలీసులు విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు. అనుమానాస్పద వాహనాలను క్షుణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు సైబర్ నేరాల భారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని సూచించారు. రహదారి ప్రమాదాల నివారణకు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తున్నారు. భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు.సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. విజిబుల్ పోలీసింగ్ ద్వారా పోలీసులు, ప్రజల మధ్య ఉంటూ వారికి రక్షణ కల్పిస్తున్నారు. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# చైతన్య స్వచ్ఛంద సంస్థలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**మదనపల్లె, డిసెంబర్ 25 ప్రభాతవార్త :**

పట్టణంలోని చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థలో గురువారం క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ముత్తుఅంగ్లమాద్యమ పాఠశాలను సుందరంగా అలంకరించి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమం జనరల్ సెక్రటరీ కవితారాణి అధ్వర్యంలో శానిటోరియంకు చెందిన విజయకుమార్ ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కవితారాణి మాట్లాడుతూ విజయకుమార్ కుటుంబసభ్యులు ప్రతినెల 25న అత్యంత పోషకవిలువలతో కూడిన మాంసాహార బోజనాన్ని అందచేస్తున్నారని తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా నిర్వహించిన పిల్లల ఆటల, పాటలు నృత్యాలు పలువురిని ఆకట్టుకొన్నాయి. డాక్టర్ జివిఎస్.బాబు మాట్లాడుతూ క్రిస్మస్ అంటే ప్రేమకు ప్రతిరూపమని సేవతోపాటు నిస్వార్థమైన సేవతో పాటు ప్రతిఫలం ఆశించని పరులకు మేలు చేయడమే క్రిస్మస్ అర్థమని తెలిపారు. కవితారాణి మాట్లాడుతూ బిన్నత్వంలో ఏకత్వం మన భారతదేశము అని విబిన్న కులాలకు మతాలకు మనదేశంలో ప్రతి ఒక్కరూ క్రిస్మస్‌ను కన్నుల పండుగలా జరుపుకొంటారని తెలిపారు. విజయకుమార్ మాట్లాడుతూ మానవదేహమే దేవాలయం అని మానవసేవే మాధవసేవ అని తెలిపారు. కేక్‌ను కట్‌చేసి పిల్లలకు అందజేశారు. అనంతరం విజయకుమార్‌ను సేవాసంస్థ బోర్డు డైరెక్టర్స్ మెమెంటో దుశ్శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాక అధ్యక్షులు ఎంపీ ఆనందన్, ట్రెజరర్ పట్నం గిరిజమ్మాల్ మొదలియార్ సంఘం నాయకులు నాగరాజులు పాల్గొన్నారు.



# అపర భగీరథుడు బిజివేముల వీరారెడ్డి

- రైతు బాంధవుడుగా ఆయనకు పేరు
- విద్యాదాతగా ప్రజలలో చెరగని ముద్ర
- ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేసిన వీరారెడ్డి
- విలువలతో కూడిన రాజకీయాలకు ప్రాధాన్యత
- దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి







**బద్వేలు, డిసెంబరు 25 ప్రభాతవార్త :**

రైతుబాంధవుడుగా, విద్యాదాతగా, ఈ ప్రాంతం కోసం అహర్నిషలు కృషి చేసి అపర భగీరథుడుగా బిజివేముల వీరారెడ్డి ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని ఎన్ని సంవత్సరాలు గడిచినా ప్రజలు వీరారెడ్డిని మరవడం కష్టతరమని దేవాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి కుమార్తె మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, ఆమె భర్త రవి కుమార్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి రితేష్‌రెడ్డి ,ఆయన సతీమణి లీలా కైవల్యారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బిజివేముల వీరారెడ్డి 25వ వర్ధంతి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎస్‌బీవీఆర్ కళాశాల ప్రాంగణంలో వీరారెడ్డి ఘాట్ వద్ద మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, విజయమ్మ, రవికుమార్‌రెడ్డి, రితేష్‌రెడ్డి, కైవల్యారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో నాలుగురోడ్ల కూడలికి చేరుకుని వీరారెడ్డి కాంస్య విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ఆనాటి రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొంది ప్రజలకు చేసిన ఎనలేని సేవ వల్లె ఆయన మరణించి ఇన్ని సంవత్సరాలు అయినా ఇంతమంది ఆదరణ ఉందంటే వీరారెడ్డి ఎలాంటి ఉక్కు మనిసో ప్రతి ఒక్కరికీ అర్థమవుతుందన్నారు. ఒక సంకల్పంతో ముందుకెళ్లి నియోజకవర్గంలోని రైతుల కష్టాలు తీర్చేందుకు రైతులు పడుతున్న ఇబ్బందులను ఎదుర్కొనేందుకు బ్రహ్మంసాగర్‌కు శ్రీకారం చుట్టి ఈరోజు లక్షల ఎకరాలకు నీరు అందించడంతో ఆయన అపర భగీరథుడిగా పేరొందారన్నారు. ఆనాటి రాజకీయాలలో ఇలాంటి నాయకుడు ఉండడం ఎంతో గర్వంగా ఉందనే విధంగా నాయకులంతా ముందుకెళ్లే వారని, ఎన్‌టీఆర్ హయాంలో మంత్రిగా పనిచేసి ప్రజల మనిషిగా ఆయనకు ప్రజలలో ఉన్న స్థానాన్ని చెరగని ముద్ర వేసుకున్నారన్నారు.

**వీరారెడ్డి అడుగు జాడలలో కార్యకర్తలకు అండగా : విజయమ్మ, రితేష్:**

ప్రజా సేవకే జీవితాన్ని అంకితం చేసి ప్రజల మన్ననలు పొందిన నేత వీరారెడ్డి అని, ఆనాడ ప్రజా సేవకోసం వేసిన ముందడుగు వెనకకు వేయకుండా వారి అడుగలలోనే మేము నడుస్తూ, కార్యకర్తలను నడిపిస్తూ పార్టీని బలోపేతం చేసేందుకు అహర్నిషలు కృషిచేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితేష్‌రెడ్డిలు అన్నారు. వీరారెడ్డి ఒక పట్టుదలతో పనిచేస్తే అది ఎంతవరకు సఫలీకృతమవుతుందనేందుకు నిదర్శనం బ్రహ్మంసాగర్ అన్నారు. రైతు బిడ్డగా రైతులకోసం అహర్నిషలు కృషిచేసి ఈ ప్రాంతం రైతాంగంపై ఆధారపడిఉందని ఉద్దేశ్యంతో ప్రత్యేక దృష్టిపెట్టి వారికి అవసరమైన ఏర్పాట్లు చేయడంలో ముందుండే వారు అన్నారు. అలాగే విద్య ప్రతి ఒక్కరూ డబ్బుతో కొనలేరనే ఉద్దేశ్యంతో విద్యాసంస్థలను పారంభించి ప్రతి పేదవాడికి విద్యనందించాలనే సంకల్పంతో విద్యాసంస్థలకు శ్రీకారం చుట్టడం నేడు విద్యాసంస్థలు విస్తరించి ప్రతి పేదవాడికి విద్యనందించేందించేలా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వీరారెడ్డి ట్రస్ట్ ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుచేసి ప్రతి పేదవాడికి వైద్యం అందించి కంటి ఆపరేషన్లు చేయించడం జరిగిందన్నారు. వీటితోపాటు ట్రస్ట్‌తో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇన్ని సంవత్సరాలు అయినా వీరారెడ్డికి ఇంతమంది నాయకులు, కార్యకర్తలు అండగా నిలిచారంటే వారు అందించిన తోడ్పాటే అని నియోజకవర్గంలో బలమైన శక్తిగా వీరారెడ్డి ఎదగడం, పార్టీకి అండగా నిలవడం గొప్ప విషయమని ప్రతి కార్యకర్తకు తాము రుణపడి ఉన్నామని వారికి ఏ కష్టం వచ్చినా మేమున్నామనే ధైర్యం నింపుతూ పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు కృషిచేస్తామన్నారు. నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు మాపై నమ్మకంతో మా వెంటే నడుస్తున్నందుకు పేరుపేరునా ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు

**వీరారెడ్డికి నివాళులర్పించిన ప్రముఖులు :**

జిల్లా టీడీపీ అధ్యక్షులు భూపేష్‌రెడ్డి, డీసీసీ బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, బీజేపీ పార్లమెంటు అధ్యక్షులు బొమ్మన సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలిశెట్టి హరిప్రసాద్, కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, డైరెక్టర్‌లు రంతుల్లా, ఏపీఐఐసీ డైరెక్టర్ వద్దిబోయిన ప్రసాద్‌రెడ్డి మార్కెట్‌యార్డు డైరెక్టర్ చిన్ని సుబ్బారావు, ఎల్ ఎస్‌పీ డ్యామ్ చైర్మన్ ఈగ వెంకటరమణారెడ్డి, బొజ్జారోశన్న, పట్టణ అధ్యక్షులు గుర్రంపాటి వెంగళరెడ్డి, మల్లికార్జునరెడ్డి, రవికుమార్‌రెడ్డి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఝాన్సి,చిన్నతూము నీటి సంఘం చైర్మన్ కొర్రపాటి సురేంద్ర, బలిజ సంఘం అధ్యక్షులు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, పోరుమామిళ్ల సర్పంచ్ యనమల జయరాములు, భైరవ ప్రసాద్, రాజారెడ్డి, జయరామిరెడ్డి, టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర జగదీశ్వర్‌రెడ్డి, ఏవో సుధాకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సాయి శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్పాయ్ జయంతి వేడుకలు

ప్రొద్దుటూరు డిసెంబర్ 25 ప్రభాతవార్త



మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్పాయ్ జయంతి వేడుకలను ప్రొద్దుటూరు పట్టణ ఒకటవ బిజెపి అధ్యక్షులు వంకదార నరేంద్రరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం తన కార్యాలయంలో వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన తోపాటు బిజెపి శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్బంగా వంకదార నరేంద్రరావు, విశ్వవిందు పరిషత్ జిల్లా అధ్యక్షులు చితిరాల నాగార్జునలు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్పేయి జయంతి రోజున కేంద్ర ప్రభుత్వం సుపరిపాలన దినోత్సవంగా ప్రకటించిన సంగతి తెలిసిందే అన్నారు. వాజ్పేయి 1924 డిసెంబర్ 25వ తేదీన మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్ లో జన్మించారన్నారు ఆర్ఎస్ఎస్ తో ప్రారంభించి బిజెపిలో కీలకపాత్ర పోషించారని అలాగే దేశ మొట్టమొదటి భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా పని చేశారన్నారు. ఐదుసార్లు పార్లమెంటు సభ్యులుగా మొదటిసారి కాంగ్రెసేతర ప్రధానమంత్రిగా కూడా పనిచేశారన్నారు. గొప్ప కవి రచయితగా రాచలీడుగా 1999 సంవత్సరంలో కార్గిల్ యుద్ధంలో దేశాన్ని నడిపించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి చెన్నై మోహన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు నలదిమ్మ కుమారి బిజెపి నాయకులు వెంకట నాయుడు ఉపేంద్ర హరికృష్ణ పరమేశ్వర రావు చౌడయ్య గగుటూరి దస్తగిరి వెంకటనారాయణ సంజీవ రాయుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య

మదనపల్లె డిసెంబర్ 25 ప్రభాతవార్త.



కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం రాత్రి మదనపల్లి పట్టణంలో చోటుచేసుకుంది. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి పట్టణ కోళ్ల బైలు పంచాయతీ వైయస్సార్ కాలనీకి చెందిన రామస్వామి, శివమ్మ దంపతుల కుమారుడు హరినాథ్, (32), తంబళ్లపల్లి మండలం మూలపల్లికి చెందిన గంగాదేవిని ఐదు సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నాడు. వివాహ అనంతరం దంపతులిద్దరూ బెంగళూరులో ఉద్యోగాలు చేసుకుంటూ జీవనం గడిపేవారు. వివాహం అయిన ఏడాది పాటు సంతోషం గడిపిన ఈ దంపతుల మధ్య కలహాలు మొదలయ్యాయి. దీంతో నాలుగేళ్ల నుంచి వీరిద్దరూ వేరువేరుగా నివాసం ఉన్నారు. బెంగళూరు నుంచి మదనపల్లికి వచ్చేసిన ఆరిన తల్లిదండ్రులతో పాటు ఇంట్లోనే ఉండేవాడు. గురువారం సాయంత్రం ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శుక్రవారం గొట్టు చెప్పుడు కాకుండా అంత్యక్రియలు చేయడానికి తల్లిదండ్రులు సిద్ధం కాగా, తన భర్త మరణంలో అనుమానం ఉందంటూ హరినాథ్ భార్య గంగాదేవి తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రి మార్చరీకి తరలించారు.

## మార్కెట్‌యార్డులో సౌకర్యాలు కల్పనకు కృషి

మదనపల్లె, డిసెంబర్ 25 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నీరుగట్టువారిపల్లె టమోటా మార్కెట్‌యార్డులో రైతుల సౌకర్యార్థం రైతు భవన వసతి ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. గురువారం టమోటా మండీ వ్యాపారస్తుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే మార్కెట్‌యార్డును సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను మండీ యజమానులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్‌యార్డులో రైతులకు మరుగుదొడ్ల నిర్మాణం, శుద్ధిచేసిన నీటి వసతి కల్పించడం జరుగుతుందన్నారు. మార్కెట్‌యార్డులో రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కూడా అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని అన్నారు. రాష్ట్రంలోనే పేరుపొందిన టమోటా మార్కెట్‌యార్డుకు పూర్వవైభవం వచ్చేలా అన్ని విధాల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మెన్ నవీన్‌చౌదరి, మండీ యజమానులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కుట్రలో భాగంగానే డిఏశ్రీనివాస్,డికే కల్పజలు అరెస్టు

మదనపల్లె, డిసెంబర్ 25 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

కొందరు స్వార్థపరుల ఆర్థికపరమైన కుట్రలలో భాగంగా మాజీ టిడిడి చైర్మెన్ స్వర్గీయ డికే ఆదికేశవులు నాయుడు కుమారుడు ప్రముఖ పారిశ్రామిక వేత్త డిఏ శ్రీనివాస్ అయన సోదరి డికే కల్పజలను అరెస్టు చేయడం దుర్మార్గమని డికే కుటుంబ అనుచరుడు ప్రముఖ వ్యాపారి కె.అరమనాథ్ జనసేన పార్టీ జిల్లా నాయకులు రామల్‌గణిలు ఆరోపించారు. గురువారం పట్టణంలో దేవాతనగర్‌లోని అమరనాథ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరల సమావేశంలో గట్టు చంరదశేఖర్, గల్లా భాస్కర్, నసీబ్, నరేష్‌నాయుడు, సతీష్‌కుమార్లతో కలసి వారు పాల్గొన్నారు. ఈసందర్భంగా అరమనాథ్,రాయల్‌గణిలు మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా రాజకీయంగా సామాజిక సేవల పరంగా డికే కుటుంబం ఎంతో ప్రసిద్ది గడిచిందన్నారు. పలు రాష్ట్రాల్లో వేలాది ఎకరాలు భూములు కొనుగోలు చేయడం జరిగిందనానరు. గత 30ఏళ్ళుగా రఘునాథ్ అనే వ్యక్తి పనిచేస్తున్నారన్న నమ్మకంతో వారిపై కొన్ని ఆస్తులను ఉంచారన్నారు. ఆయన మృతి చెందడంతో పోలీసులు, రఘునాథ్ కుటుంబసభ్యులు డికే కుటుంబమే ఈ హత్యకు కారణమని కేసులు బనాయించారన్నారు. రఘునాథ్ మృతి వెనుక డికే కుటుంబం ప్రమేయం లేదని ఐదేళ్ళ క్రితమే తీర్పువచ్చిందన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి విజయపతంలో ఉన్న డికే కుటుంబంపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా డికే కుటుంబంపై అసత్య ఆరోపణలు మానుకోవాలని హితువు పలికారు.

## నూతన ఎస్సైగా ఉమామహేశ్వర్ రెడ్డి

రామసముద్రం డిసెంబర్ 25 ప్రభాతవార్త



రామసముద్రం మండల నూతన ఎస్సైగా గురువారం మహేష్ శ్వర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ సిబ్బంది ఘనస్వాగతం పలికారు. ఈయన ఇంతకుముందు తంబళ్లపల్లె పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించారు. రామసముద్రం ఎస్సైగా విధులు నిర్వహించిన దిలీప్ కుమార్ మదనపల్లి 1స్టేషన్ కు బదిలీ అయ్యారు.

## ప్రపంచ శాంతికి ఏసుక్రీస్తు బోధనలు అవసరం

వేంపల్లి: డిసెంబర్ 25 ప్రభాతవార్త



ప్రపంచ శాంతికి ఏసుక్రీస్తు బోధనలు ఎంతైనా అవసరమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. గురువారం వేంపల్లిలో ఏసుక్రీస్తు జన్మదిన మైన క్రిస్మస్ పండుగను కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉంది అన్నట్లు ఆధునిక మానవుడు అన్నీ ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడని, ఇటువంటి పరిస్థితుల్లో ఏసుక్రీస్తు బోధనలు, ఆయన జీవన విధానము ఆధునిక మానవునికి ప్రశాంతిని కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం ,వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు అమర్, ఉత్తన్న, వెంకటేశు, చిన్న కోట్ల నాగరాజు, రమణ, వినయ్,బద్రీనాథ్, వేమారాజా, రాఘవయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జా చేశారని రిలే నిరాహార దీక్ష

సిద్దవటం డిసెంబర్ 25 ప్రభాతవార్త



మండలంలోని పెద్దపల్లె రెవెన్యూ గ్రామ పరిధిలోని మాధవరం1 గ్రామంలో విలువైన ప్రభుత్వ భూమిని స్థానికులతో కలిసి కొందరు ఆక్రమించే పనులు చేపట్టారు. దాదాపు 40 ఎకరాలకు పైబడిన భూమిపై మొక్కలు తొలగించి చదును చేశారు. మాధవరంలోని 937 సర్వే నంబరులోని దాదాపు 154 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా మాధవరం1లోని ఎస్.కే.ఆర్ నగర్ దళితులు గురువారం నిరవధిక రిలే నిరాహార దీక్షలు చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. తమ భూములు తమకే ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. గతంలో మాధవరం 1లోని ఎస్.కే.ఆర్ నగర్ దళితులు భూపంపిణీ కింద పట్టాలు మంజూరు చేసేందుకు రెవెన్యూ అధికారులు సిద్ధం చేశారు. అయితే నేటికీ వారికి పట్టాలు మంజూరు చేయలేదు. తరచూ ఈ భూమి ఆక్రమణ చేసేందుకు పలువురు ప్రయత్నిస్తుండడంతో సర్వే చేసి తమకు భూమి పట్టాలు ఇవ్వాలని పలుమార్లు దళితులు రెవెన్యూ అధికారులను కోరారు. ప్రస్తుతం ఆయా ప్రభుత్వ భూమిని కొందరు పొక్లెయిన్ యంత్రం తెచ్చి భూమిలో చదును పనులు నిర్వహించారు. ఈ భూమిపై తమకు ఒక్కొక్కరికీ నాలుగు ఎకరాల పైబడి పట్టాలు ఉన్నాయంటూ స్థానికులు చెబుతున్నారు. భూ కబ్జా దారులను తాము వచ్చి వారి పనులు అడ్డుకునే ప్రయత్నాలు చేసినప్పటికి మళ్లీ వారు రాత్రివేళ పనులు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఇలా కొన్నిరోజులుగా వారు యంత్రాలతో చదును రాత్రివేళ భూమి చదును చేసే పనులు కొనసాగిస్తున్నారన్నారు. ఈ భూముల పక్కన నేషనల్ గ్రీన్ హైవే రహదారి నిర్మాణం కోసం పనులు కొనసాగుతుండడంతో అందరికళ్లు ఈ భూమిపైన పడ్డాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్హులైన తమకు భూములు తమకు ఇచ్చేంత వరకు నిరవధిక రిలే నిరాహార దీక్షలు చేస్తామని చదును చేసిన స్థలంలో వారు ఆందోళన చేస్తున్నారు. భూ ఆక్రమిత పనులపై తహసీల్దారు ఆకుల తిరుమల బాబు ను వివరణ కోరగా సదరు ప్రభుత్వ భూమిలో తాము ఎవ్వరికీ పట్టాలు పంపిణీ చేయలేదన్నారు. కొందరు స్థానికులు కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెచ్చుకున్నారని కోర్టు ఆర్డర్ ను పరిశీలిస్తామన్నారు. ప్రభుత్వ భూమిని ఎవరూ ఆక్రమించినా చట్ట రిత్యా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# దివంగత మంత్రి వీరారెడ్డి సేవలు చిరస్మరణీయం

మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ప్రసాద్





బద్వేల్ అర్బన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త :

రైతు బాంధవుడు, దివంగత మంత్రివర్యులు బిజీ వేముల వీరారెడ్డి అన్నారు. 25 వ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన ఘాటుకు పుష్పాంజలి సమర్పించి నివాళులర్పించినట్లు టిడిపి కడప జిల్లా వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ కానమర్లపూటి ప్రసాద్, మార్కెట్ యార్డు డైరెక్టర్ కొలిశెట్టి నాగరాజా, సీనియర్ న్యాయవాది పి.వి.ఎన్ ప్రసాద్, ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షులు కే.వి సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత మంత్రి వీరారెడ్డి ఆర్యవైశ్యులందరికి అందుబాటులో ఉంటూ ఆర్యవైశ్యులకు ఏ సమస్య వచ్చిన వారి సమస్యల పరిష్కారానికి వారు చేసిన కృషి నేటికీ ప్రజల్లో మరువలేకపోతున్నామన్నారు.తండ్రికి తగ్గ తనయురాలుగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వారి తండ్రి కోవలోనే ప్రజలకు బద్వేల్ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి వారి సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. యువతకు ఆయన జీవితం ఒక ఆదర్శమని అన్నారు. వీరారెడ్డి ప్రజాసేవకు అంకితమైన నేతగా, నిరాడంబర జీవనశైలితో ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి. పేదల సమస్యలపై ఎప్పుడూ స్పందిస్తూ, వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచారన్నారు. సమాజ హితమే లక్ష్యంగా పనిచేసిన ఆయన జీవితం యువతకు ఆదర్శప్రాయం. ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచే నాయకుడిగా వీరారెడ్డి గారు గుర్తింపు పొందారనీ, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారు ఆకాంక్షించారు, అనంతరం బద్వేల్ పర్యటనకు విచ్చేసిన కడప జిల్లా టిడిపి ఇన్చార్జిలిపిరాళ్ల భూపేష్ రెడ్డిని మరియు దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డిని పలువురు ఆర్యవైశ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు, ఈ కార్యక్రమం లో కొప్పర్తి రాదయ్య, ఆవోప సెక్రటరీ సివి నాగేశ్వరరావు, జొన్నలగడ్డ సుధాకర్, ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, దాస జయరామయ్య, చింతకుంట రవి, వైభవ్ ప్రసాద్, భూపాలం రాఘవేంద్ర తోపాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

# హిందూ సమాజాన్ని సంఘటితం చేయడానికే హిందూ సమ్మేళన సభలు






ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ ఎస్ ఎస్) ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భంగా ప్రొద్దుటూరు నగర హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణంలో ఇరవై ప్రాంతాలలో హిందూ సమ్మేళన సభలు నిర్వహిస్తోంది. ముఖ్యంగా హిందువులలో అవగాహన కల్పించడం ఈ సమ్మేళన ఉద్దేశ్యం.వీటిలో భాగంగా స్థానిక నాగేంద్రనగర్లోని రెండవ రాశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర గురువారం సాయంత్రం హిందూ సమ్మేళనం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా, ముఖ్య వక్తగా తాడిపత్రి నుంచి వచ్చిన కత్తి రామచంద్రారెడ్డి హాజరయ్యి హిందుత్వం యొక్క గొప్పతనం గురించి వివరించారు. హిందూ ధర్మాన్ని విడనాడకుండా దేవాలయాలను కాపాడుకోవాలని హిందూ సమాజాన్ని బలహీనం కాకుండా మేలుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా శ్రీ బ్రహ్మ పథం పీఠాధిపతి,శ్రీ విశ్వధర్మ పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షులు అయిన శ్రీ కృష్ణమాచార్య మరియు రామాయణ, భారత,భాగవతాలను బోధిస్తూప్రవచనాల ద్వారా ప్రజలలో హిందూ మతం విశిష్టత గురించి హిందువుల జీవన విధానం గురించి మరియు భారత దేశం అభివృద్ధిలో హిందువుల పాత్ర గురించి దివ్య సందేశాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలలో ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు, ప్రొద్దుటూరు నగర హిందూ సమ్మేళన సమితి సమన్వయ కర్త డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, గంగాధర్, అంబటి పార్వతమ్మ, డి భాస్కరరావు, ఓ సుధాకర్ రెడ్డి, బాలాజీ, శివ, సుధాకర్, సురేంద్ర, ఆర్ఎస్ఎస్ నగర అధ్యక్షుడు బాల సుబ్బరాయుడు,బొర్ర రామాంజనేయులు,జింక సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. సమన్వయ కమిటీ అనేక హిందూ సంస్కృతిని మరియు సనాతన ధర్మాన్ని గురించిన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. హిందువులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, హిందూ బంధువులు, పుర ప్రజలు పాల్గొని క్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉచిత వైద్య శిబిరం




ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్ పేయి 101వ జయంతి పురస్కరించుకొని సర్వో దయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని వాజ్ పాయ్ నగర్ నందు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ బద్వేలి శివప్రసాద రెడ్డి పాల్గొని స్లమ్ లోని ప్రజలకు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్త లను అవగాహన కల్పించారు. అనంతరం 22మందికి వైద్య పరిక్షలు చేసి అవసరమైన వారికి సిర్డ్స్ తరుపున ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సిర్డ్స్ ప్రసిడెంట్ ఎంవి సుబ్బారెడ్డి, సెక్రటరీ ఒంటెద్దు చెన్నమ్మ, సభ్యులు చంద్ర ఓబుళరెడ్డి, శ్రావణ్ కుమార్ రెడ్డి, పెద్దన్న, శిల్పలత పాల్గొన్నారు.

## పిచ్చి బఠాణీలు.. మెచ్చు గుణాలు

**తాజా బఠాణీలు..** ఆకుపచ్చ ముత్యాల్లా ఎంత అందంగా ఉంటాయి కదూ! చూస్తుంటేనే నోట్లో వేసుకోబుద్దేస్తుంది. బఠాణీలను క్యాలీఫ్లవర్, క్యాబేజ్, బంగాళదుంప, క్యారెట్.. ఇలా దేనితో కలిపి వండినా వాటి రుచి రెట్టింపవుతుంది. బిర్యానీ, కిచిడీల్లో ఇవి గనుక లేకపోతే.. పెద్ద లోటుగానే ఉంటుంది. వీటితో స్వీట్లు, హాట్లు కూడా చేయొచ్చు. సూప్, సలాడ్ రూపంలోనూ సేవించవచ్చు. బఠాణీల్లో ఎన్ని సుగుణాలున్నాయంటే.. ఇవి.. పచ్చిబఠాణీలు ఎర్రరక్త కణాలు వృద్ధిచెందడంలో, శరీరం అంతటికీ ప్రాణవాయువును అందజేయడంలో తోడ్పడతాయి. రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధం చేస్తాయి. బఠాణీలు తినడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది. తరచుగా బఠాణీలు తినేవారికి క్యాన్సర్ వచ్చే అవకాశం తక్కువ. వీటిలో ఉన్న సెపోనిన్స్ ద్రవ్యాలు క్యాన్సర్ చేరిన సూక్ష్మ క్రిములను నశింపచేస్తాయి. వీటిల్లో ఉండే కెరోటినాయిడ్స్, జిక్సాందౌథిన్లు కళ్లకు దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా కాపాడతాయి. యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. మధుమేహం, ఉబకాయం, గుండెజబ్బుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఇవి కొన్ని రకాల క్యాన్సర్లను సైతం నిరోధిస్తాయని పరిశోధనల్లో తేలింది.

# గ్రామాల్లో చిరుధాన్య విప్లవం

**చేయి చేయి కలిపితే చేతకానిది ఏముంటుంది? వీళ్లదీ అదేమాట. ఐదువేలమంది మహిళలు కాయగూరలు పండించి నగరాలకు ఎగుమతి చేశారు. ఫర్నిచర్ తయారుచేసి పట్టణాలకు పంపించారు. తాజాగా చిరుధాన్యాలని సామాన్యులకు చేరవచేస్తూ ఆరోగ్యానికి పట్టం కడుతున్నారు.**

జనగామ జిల్లాలోని కాకతీయ మహిళా సహకార సంఘం ఏం చేసినా అది తోటివారికి స్ఫూర్తినిస్తూనే ఉంది.

కొవిడ్ తరవాత స్టేషన్‌ఘన్‌పూర్ ప్రాంతంలోని పల్లెల్లో ఒక కార్పొరేట్ సంస్థ సర్వే నిర్వహించింది, ఆశ్చర్యంగా ఒక్క తాటికొండ గ్రామంలోనే 600 బిపి, షుగర్ వ్యాధిగ్రస్థులున్నట్టు ఆ సర్వేలో తేలింది. ఈ విషయం తెలుసుకున్న కాకతీయ మహిళా సహకార సంఘం సభ్యులు.. అనారోగ్యం నుంచి కోలుకోవడానికి చికిత్సతో పాటు చిరుధాన్యాలతో స్వీట్లతో సహా అన్ని రకాల వంటలూ చేసు కోవచ్చని ముందుగా తమ సంఘ సభ్యులకే అవగాహన కల్పించారు. ఆ తరవాత నుంచీ మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ వంటిచోట్ల సేంద్రియ పద్ధతుల్లో పండించిన జొన్నలు, రాగులు, సజ్జలను నెలకోసారి లారీల్లో ఘన్‌పూర్ తెప్పించుకుంటున్నారు. సొంతంగా గిర్నీలు, మరమిల్లులు ఏర్పాటు చేసుకుని చిరుధాన్యాలని మర పట్టిస్తున్నారు. గ్రామాల్లో చిన్నచిన్న దుకాణాలు ఏర్పాటు చేసి బయటకన్నా పది రూపాయలు తక్కువకే పిండి, రవ్వ అమ్ముతు న్నారు. ప్రస్తుతం వీరు 75 గ్రామాల్లో ప్రతి నెలా జొన్న, రాగి, సజ్జ పండి, రవ్వలతోపాటు గోధుమలను విక్రయిస్తూ ఆరోగ్యానికి పట్టం కడుతున్నారు. ఇంతకీ వీళ్ల ప్రయాణం ఎలా ప్రారంభమైందంటే 22 ఏళ్ల నక్రితం గ్రామీణ మహిళల శక్తిని ప్రపంచానికి చాటేందు వెంకటస్వామి స్టేషన్‌ఘన్‌పూర్ మండల కేంద్రంలో 12 మంది సభ్యులతో కాకతీయ మహిళా మాక్స్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేశారు. వీరంతా నెలకు రూ.పది నుంచి రూ.50 వరకు పొదుపు చేస్తూ ఆర్థికంగా బలపడ్డారు. క్రమంగా వీళ్ల పొదుపు కోట్ల రూపాయలకు చేరుకుంది. అలా అలా ఒకరి నుంచి ఒకరు స్ఫూర్తి పొందుతూ 75 ఊళ్లలో 5200 మంది సభ్యులు ఈ సంఘంలో చేరారు. పొదుపు సొమ్ముతో మొదట వీళ్ల ఒక సూపర్ మార్కెట్ ప్రారంభించారు. ఆ తరవాత వ్యాపారంలో చురుకుగా ఉండేందుకు కంప్యూటర్ శిక్షణ తీసుకున్నారు., 2018లో సేంద్రియ కూరగాయలు పండించి హైదరాబాద్‌కు మొత్తంలో ఎగుమతి చేసేవారు. సంఘంలోని ఒంటరి మహిళలువడ్రంగం పనిలో శిక్షణ తీసుకున్నారు.గుమ్మాలు, కిటికీలు, డైనింగ్ టేబుళ్లు కంప్యూటర్ టేబుల్ చేసి ఉపాధి పొందుతున్నారు. అలా అంచెలంచెలుగాఎదుగు తున్న ఈ సంఘం ప్రస్తుతం చిరుధాన్యాల ఉత్పత్తులతోనూ దూసుకెళ్లోంది.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

వేంపల్లి: డిసెంబర్ 25 ప్రభాతవార్త



మండల కేంద్రమైన వేంపల్లిలో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులు తుంగభద్ర కేసి కెనాల్ చైర్మన్ జోగి రెడ్డి, వేంపల్లి పరిశీలకుడు అంజిగుట్టు రఘునాథరెడ్డి లు హాజరై క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఘనంగా శాలువాలు కప్పి పూలదండలు వేసి స్వాగతం పలకగా ముందుగా కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి క్రిస్మస్ గురించి వివరిస్తూ క్రమశిక్షణ, ప్రేమ, శాంతి, సహనం, సేవాభావం వంటి అనే ఆయన బోధనలో అందరికీ ఆదర్శం, అనుసరనీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాముని రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్, పట్టణ అధ్యక్షుడు నామ వేమకుమార్, టిడిపి పార్టీ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఫేస్ వాష్ అండ్ గో

కడప క్రైం, డిసెంబరు 25, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు రహదారులపై ప్రమాదాలు జరగకుండా ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమం చేపట్టారు. జిల్లాలోని రహదారులపై బ్లాక్ స్పాట్స్ గుర్తించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసు అధికారులు తమ సిబ్బందితో ప్రతి రోజు తెల్లవారుజామున లారీలు, బస్సులు, వ్యాన్లు, కార్లు, తదితర వాహనాల డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపుతున్నారు. లారీలు, కార్లు, వ్యాన్లు, బస్సులు ఇతర వాహనాలు నడిపే సమయంలో తమ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని డ్రైవర్లకు పోలీసు అధికారులు సూచించారు.

## ముమ్మరంగా వరి ధాన్యం కొనుగోలు

దువ్వూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కెసి కాలువ ఆయకట్టు ప్రాంతంలో వరి ధాన్యం దిగుబడులు రావడంతో ప్రభుత్వం తరఫున ముమ్మరంగా ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయి. గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వం వరి ధాన్యానికి మద్దతు ధర ఎక్కువగా ఉండటంతో వరి రైతులు ప్రభుత్వానికే ధాన్యాన్ని అమ్మేందుకు సిద్ధపడుతున్నారు. ఏడాది ఖరీఫ్ సీజన్లో మండలం లో సుమారు 10వేల ఎకరాల్లో వరి సాగు అయింది. ప్రస్తుతం వరి దిగుబడుల రాక మొదలైంది. దీంతో ప్రైవేట్ వ్యాపారస్తులు అటు ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రైవేట్ వ్యాపారస్తులు క్వింటాలుకు 1974 రూపాయలు చెల్లిస్తుండగా ప్రభుత్వం 2389 రూపాయలు 17 శాతం తేమతో కొనుగోలు చేస్తుంది. దీంతో ప్రభుత్వం చెల్లిస్తున్న ధర అధికంగా ఉండడంతో కొంతమంది రైతులు ప్రభుత్వానికే విక్రయిస్తున్నారు. ప్రభుత్వం రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ద్వారా డీసీఎంఎస్‌ను మధ్యవర్తిగా ఉంచుకొని వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంది. వరి ధాన్యం కొనుగోలు చేసే సమయంలో సంచులు, హమాలి ఖర్చులతో సహా ప్రభుత్వమే భరిస్తుండంతో వరి రైతులకు కొద్ది మేర ఊరట లభిస్తుంది. అంతే కాకుండా ప్రైవేట్ వ్యాపారస్తుల కన్నా ప్రభుత్వమే ఎక్కువ ధర చెల్లించడం ఒక కారణంగా చెప్పవచ్చు. ప్రస్తుతం పాత వరి ధాన్యం రేటుతో కొత్త వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. దీంతో ప్రస్తుతం వస్తున్న దిగుబడులను ప్రభుత్వానికే అమ్మేందుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. మండలంలో ఎర్రబల్లె, దువ్వూరులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. రైతులు ముందుగా కొద్దిమేర శాంపిల్స్ తీసుకొని వస్తే వాటిని ల్యాబ్ లో పరీక్షించి నాణ్యమైనవిగా తేలిన తర్వాత ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. కొనుగోలు చేసే సమయంలో పొలం వద్దకే వచ్చి ధాన్యాన్ని తీసుకువెళ్తున్నారు. ఏది ఏమైనా ఎన్నడూ లేని విధంగా ప్రైవేట్ వ్యాపారస్తుల కంటే క్వింటాల్కు ఎక్కువగా రూ.415 చెల్లిస్తుండడంతో ప్రభుత్వం తరపున వరిధాన్యం కొనుగోలు ముమ్మరంగా జరుగుతున్నాయని చెప్పవచ్చును.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

దువ్వూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గురువారం క్రిస్మస్ వేడుకలు క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా ప్రార్థన మందిరాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. దువ్వూరు, చల్లబసాయి పల్లె, గుడిపాడు, కాన గూడూరు, చెంచుపల్లె, మాసన పల్లె తదితర గ్రామాల్లో చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించి రాత్రి ప్రార్థనలు నిర్వహించారు. అలాగే పలు చోట్ల ఆటల పోటీలు నిర్వహించి బహుమతు లను కూడా అందజేశారు. ఈ సందర్భంగా పాస్టర్లు క్రీస్తు సందేశమును అందజేశారు.

## వీరారెడ్డికి ఘనంగా నివాళు

బద్వేలు, డిసెంబర్ 25, ప్రభాతవార్త



మాజీ మంత్రివర్యులు, ప్రజానాయకులు బిజి వేముల వీరారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎల్ ఎస్ పి డ్యామ్ చైర్మన్ ఈగ వెంకట రమణారెడ్డి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి ప్రజల కోసం చేసిన సేవలను ఆయన స్మరించుకున్నారు. వీరారెడ్డి రాజకీయ జీవితంలో ప్రజా సంక్షేమాన్ని ధ్యేయంగా చేసుకొని నిరంతరం కృషి చేశారని, ముఖ్యంగా బద్వేలు నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివని వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు.

## కన్నవారి కన్నీరు తుడిచిన ఖిఖాకీఖి కవచం

రాయచోటి టౌన్ డిసెంబర్ 25 ప్రభాతవార్త



రాయచోటి, పట్టణంలో గురువారం 9 గంటల సమయం.లో మహబూబ్ బాషా వీధిలో సందడి నెలకొంది. కానీ, బి. నాగార్జున ఇంట్లో మాత్రం ఒక్కసారిగా నిశ్శబ్దం ఆవరించింది. 4 ఏళ్ల చిన్నారి శ్రీహాన్ ఆడుకుంటూ కనిపించకుండా పోయాడు. అల్లారుముద్దుగా పెంచుకుంటున్న కొడుకు కళ్లముందు లేకపోవడంతో ఆ తల్లిదండ్రుల గుండె ఆగినంత పనైంది. వీధి వీధి గాలించారు.. పిలిచారు.. కానీ ఫలితం లేదు. దిక్కుతోచని స్థితిలో వారు పరుగెత్తుకుంటూ రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ మెట్లెక్కారు. తల్లిదండ్రుల కళ్ళలో భయాన్ని చూసిన సీఐ బీవీ. చలపతి క్షణం కూడా వృధా చేయలేదు. వెంటనే ఎస్ఐ జహీర్, కానిస్టేబుళ్లు పవన్ కుమార్, దామోదర్ లతో ఒక టీమ్ ఏర్పాటు చేశారు. “బిడ్డ ఎక్కడికి పోడు.. మేమున్నాం“ అని ధైర్యం చెప్పి గాలింపు మొదలుపెట్టారు. ఒకవైపు టెక్నాలజీ (సీసీ కెమెరాలు), మరోవైపు క్షేత్రస్థాయి నెట్‌వర్క్.. పోలీసు యంత్రాంగం ఉరుకులు పెట్టింది. సరిగ్గా అదే సమయంలో, ఏడుస్తూ రోడ్డుపై వెళ్తున్న పిల్లాడిని గమనించిన ఒక మటన్ వ్యాపారి, బాబును మసీదుకు చేర్చారు. మసీదు మైకులో పిలుపు.. పోలీసుల స్పంద మసీదు నుండి బాబు ఆచూకీ గురించి అనౌన్స్‌మెంట్ వస్తున్న తరుణంలోనే, నిరంతరం అప్రమత్తంగా ఉన్న పోలీసు బృందం అక్కడికి చేరుకుంది. ఫిర్యాదు అందిన కేవలం 10 నిమిషాల్లోనే పిల్లాడిని క్షేమంగా భుజాన ఎత్తుకున్నారు. స్టేషన్లో ఎదురుచూస్తున్న తల్లిదండ్రుల వద్దకు పోలీసులు బాబును తీసుకురాగానే, ఆ తండ్రి తన బిడ్డను హత్తుకుని ఏడ్చిన తీరు అక్కడున్న వారిని కదిలించింది. 10 నిమిషాల క్రితం ఉన్న భయం, ఇప్పుడు అనంతమైన కృతజ్ఞతగా మారింది.

**ఎస్పీ అభినందనలు.**

ఈ వేగవంతమైన రెస్క్యూ ఆపరేషన్ గురించి తెలుసుకున్న జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ పోలీసు బృందాన్ని మనస్ఫూర్తిగా అభినందించారు.

**CHANGE OF NAME/SURNAME**

I, **BHUMI SUNIL**, Father of **BHUMI DHRUVA DEVA**, resident of D. No, 57/342-B-1, Akkayapalli, Y.S.R. Dist.-516003, A.P. I declare that I shall at all times hereafter in all records as my child former name/surname of **BHUMI DHRUVA DEVA.** Passport number W3367529.

## విద్యుత్‌కు అంతరాయం

తొండూరు డిసెంబర్ 25 ప్రభాతవార్త :

మండలంలోని మల్లెల గ్రామ పరిధిలో గల 26.12.2025వ తేదీ, శుక్రవారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 15:00గంటల వరకు 11కెవి మల్లెల టౌన్ మరియు కోరావానిపల్లి ఫీడర్స్ లైన్ షిఫ్టింగ్ వర్క్ కారణంగా 33/11రీజు మల్లెల సబ్ స్టేషన్ , పరిధిలోని మల్లెల టౌన్, కోరావానిపల్లి మరియు బూచుపల్లి గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. దయచేసి ప్రజలు మరియు రైతులందరూ సహకరించవలసినదిగా కోరుతున్నాను. తొండూరు మండలం విద్యుత్ ఏఈ వి.బాలసంజీవులు ఒక ప్రకటన ద్వారా రైతులకు సమాచారాన్ని అందజేస్తూ వారి యొక్క పనులకు ఆటంకం కలగకుండా ముందస్తు చర్యగా తెలియజేశారు.

## నిబద్ధతకు ప్రతిరూపం మాజీ ప్రధాని వాజ్ పేయి

లక్కిరెడ్డిపల్లి ; డిసెంబర్ 25, ప్రభాతవార్త



నిబద్ధతకు ప్రతిరూపం మాజీ ప్రధాని అటల్ బిహార్ వాజ్పేయా అని మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్, బిజెపి మండల ఇన్చార్జి అధ్యక్షులు జానం బాలాజీలు అన్నారు. గురువారం స్థానిక మూడు రోజుల కూడలిలో వాజే పేయా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి, రాజకీయాలతో అందరి మన్ననలు పొందిన ఏకైక ప్రధాని వాజ్పేయా అన్నారు. సిద్ధాంతాలకు కట్టుబడి ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి అని అభివర్ణించారు ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు జయచంద్ర నాయుడు బిజెపి కిషన్ మోర్చా సీనియర్ నాయకులు కృష్ణ, బిజెపి సీనియర్ నాయకులు చెంచర్ల ఆంజనేయులు మండల కన్వీనర్ లక్కీ శశిధర్, గురుస్వామి రమణ రామాంజనేయులు గౌరీ అబ్బాస్ అలీఖాన్ శంకరప్ప రామచంద్ర విహెచ్పి నాయకులు విశ్వనాథ్ రాయల్ మైనార్టీనాయకులు సయ్యద్ మసూద్ పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

తంబళ్లపల్లె డిసెంబర్ 25 ప్రభాతవార్త ః



మండలంలో గురువారం క్రిస్టియన్ సోదరులు క్రిస్మస్ పండుగ నిర్వహించుకున్నారు. తంబళ్లపల్లె మండల కేంద్రంలోని చర్చిలో పాస్టర్ పాల్ రాజ్ ఏసుక్రీస్తు ప్రవచనాలు బోధించారు. ఏసు ప్రభువు మనిషిలో ప్రేమ, దయ, కరుణ, క్షమా గుణం కలిగి నిస్వార్థంగా మానవ సేవ చేయాలని ప్రబోధించినట్లు హితబోధ చేశారు. అనంతరం ఆర్.ఎం.పి డాక్టర్ మున్నా పేదలకు బెడ్ షీట్లు పంపిణీ చేశారు. పలువురు దాతలు అన్నదానం, పలు రకాల సేవలు చేశారు. అదేవిధంగా ఎద్దుల వేమన్నగారిపల్లి, క్రాస్ రోడ్,ఏటిగడ్డ పల్లి, రేణుమాకులపల్లి, ఉప్పులూరి వాండ్లపల్లి, పంచాలమర్రి,కుక్క రాజు పల్లి చర్చల్లో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఆంజనేయులు, పోర్టు నరసింహులు, లైన్ ఇన్స్పెక్టర్ భాస్కర్, దేవ శిఖామణి, రామలక్ష్మమ్మ, క్రిస్టియన్ సోదరులు పాల్గొన్నారు.

## సబ్‌ఇన్స్పెక్టర్‌గా డి.శోభ



లక్కిరెడ్డిపల్లె; డిసెంబర్ 25, ప్రభాతవార్త

లక్కిరెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్‌గా డి.శోభ గురువారం బాధ్యతలు చేపట్టారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ శోభా మాట్లాడుతూ ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ చట్ట వ్యవస్థలను మరింత పటిష్టం చేస్తామని తెలిపారు. నేరాల నియంత్రణ, ప్రజలతో సమన్వయం పెంచుతూ పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా స్టేషన్ పోలీసు సిబ్బంది ఎస్ఐ శోభకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా వాజ్ పాయ్ జన్మదిన వేడుకలు

తంబళ్లపల్లె డిసెంబర్ 25 ప్రభాతవార్త ః



మండల కేంద్రంలో గురువారం దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్101వ జన్మదిన వేడుకలు బిజెపి, కూటమి నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాస్ రోడ్లో బిజెపి జెండా ఆవిష్కరించి వాజ్ పాయ్ చిత్రపటానికి పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రమణ, మాజీ అధ్యక్షులు రామస్వామి రెడ్డి, రాఘవరెడ్డి,మగ్గాల లక్ష్మయ్య, సుబ్బయ్య,అసెంబ్లీ కన్వీనర్ శంకర్ రెడ్డి,కొటాల మల్లికార్జున, యుగంధర్,టిడిపి నాయకులు ఉత్తమ రెడ్డి, పురుషోత్తం,యువగళం మనిగే బాలాజీ,నరసింహులు, సుధాకర్ రెడ్డి, వీరాంజనేయులు, పీర్లమాబు, పాల్గొన్నారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

పెనగలూరు డిసెంబర్ 25 ప్రభాతవార్త



మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లోఇంగ్లీష్ సబ్జెక్టు గెస్ట్ ఫ్యాకల్టీ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. అభ్యర్థులు ఎం ఏ ఇంగ్లీషు నందు యాభై శాతం మార్కులు కలిగిన అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు ఈ నెల 28వ తేదీ లోపల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులుకి అందజేయాలని కోరారు. ఈ నెల 29వ తేదీన డెమో క్లాసులు కళాశాలలో ఉదయం 10 గంటలకు నిర్వహించబడును అని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు.

## తంబళ్లపల్లె ఎస్సైగా అనిల్ కుమార్

తంబళ్లపల్లె డిసెంబర్ 25 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె ఎస్ఐగా అనిల్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఏఎస్ఐ నజీర్ భాష, సిబ్బంది ఘనంగా సన్మానించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మల్లయ్య కొండ మహాశివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె మండలంలో శాంతి భద్రతలు పరిరక్షణతో పాటు ఆ సాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని తెలిపారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి సిబ్బందితోపాటు ప్రతి ఒక్కరూ మండలంలో నేర రహిత సమాజం కోసం సహకరించాలన్నారు.

## సిపిఐ 100 సంవత్సరాల శత జయంతి ఉత్సవాలు

పెనగలూరు డిసెంబర్ 25 ప్రభాతవార్త



మండల పార్టీ కార్యదర్శి గానిగి పెంట ఆదినారాయణ అధ్యక్షతన జెండాలు ఎగరవేయడం జరిగినది. ఇందుర్లూరు హైస్కూల్ పక్కన జండాను రైల్వేకోడూరు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు ఎన్ సరోజనమ్మ తిరుమల రాజుపేటలో రైల్వేకోడూరు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు చింతలపూరి నాగమ్మ. ముళ్లూరు పల్లి గ్రామంలో జెండా రైల్వే కోడూరు నియోజవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. కాకర్లవారిపల్లిలో మండల పార్టీ సహాయ కార్యదర్శి ఈరి లక్ష్మీనారాయణ జెండాను ఎగరేశారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని శతజయంతి ఉత్సవాలు నిర్వహించుకుంటున్నామన్నారు. కనీస వేతన చట్టం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం,సమాచార హక్కు చట్టం,విద్యా హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల ఆశా జ్యోతి వాజ్ పేయ్

సిద్ధవటం డిసెంబర్ 25 ప్రభాతవార్త



భారతదేశంలో పేద బలహీన వర్గాలకు అండగా నిలబడ్డ మహోన్నతమైన వ్యక్తి భారతదేశమాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్ పేయ్ అని కడప జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్ తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటంలో బిజెపి మండల అధ్యక్షులు సుబ్రమణ్యం ఆధ్వర్యంలో గురువారం మాజీ ప్రధాని వాజ్ పేయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా బిజెపి ప్రధాన కార్యదర్శి శతజయంతి వేడుకలు నిర్వహించి పోలీస్ లైన్ క్రాస్ నుండి కమ్యూనిటీ వైద్యశాల వరకు ర్యాలీ నిర్వహించి రోగులకు పండ్లు పాలు పంపిణీ చేపట్టారు. సిద్దవటం మండల టిడిపి అధ్యక్షులు సుబ్రమణ్యం మాట్లాడుతూ మాజీ దేశ ప్రధాని అటల్ బీహార్ వాజ్ పేయ్ చూపించిన మార్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేద బలహీన వర్గాల కుటుంబాలకు ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కృష్ణ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి కాకర్ల భాస్కర్ రెడ్డి తదితర మండల బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు

లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 25 ప్రభాతవార్త



మండలంలోని మిస్ప లూథరన్ భోజపా ప్రార్థనా మందిరాల్లో గురువారం వేకువ జావున నుండి క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకుంటున్నారు. ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా క్రిస్మస్ వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. లూథరన్ చర్చిలో పాస్టర్ మల్లు రాజశేఖర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో మొదలయ్యాయి. ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చర్చి పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది క్రిస్మస్ వేడుకల ప్రారంభ సూచకంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి చుట్టూ శిలువ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. ఈ ఊరేగింపు సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్న చర్చి ప్రాంగణాలు ఆధ్యాత్మిక సందేశాలతో మార్మోగాయి. 'శాంతి, ప్రేమ, సోదరభావం' అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యక్రమం చర్చిఫాదర్ రాజా, ప్రేమ్, విజయ్, సైమన్, కిరణ్ పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

రైల్వేకోడూరు డిసెంబర్ 25 ప్రభాతవార్త



పట్టణంలోని ఎస్ఏఎల్సి చర్చిలో గురువారం క్రిస్మస్ పండుగ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ కూడా చైర్మన్ ముక్కారూపానందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ముక్క రూపానంద రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవులంటే తనకు మంచి అభిమానం అని బాల్యదశ నుంచి వారు చూపిస్తున్న మత సంబంధిత లక్షణాలు ఎంతో ఇష్టమన్నారు. అనంతరం పాస్టర్ ఇమ్మానుయేల్ బాబు చైర్మన్ పాలెం భానులు ఏర్పాటుచేసిన క్రిస్మస్ కేకును కట్ చేసి పాల్గొన్న క్రైస్తవ భక్తులకు కూటమి నాయకులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మలిశెట్టి మురళీధర్ గౌడ్, బిజెపి ఆంజనేయులు, సూరపు రాజు సుబ్బరాజు, నవీన్, హెమ్ రాజ్, మనీ, కొమ్మ శివ లతోపాటు క్రైస్తవులు పి ప్రకాష్, ప్రదీప్, చౌడవరం భాస్కర్, వేడుక సంతోష్‌తో పాటు క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

## మదనపల్లెలో విద్యార్థినికి విద్యుత్ షాక్

మదనపల్లె క్రైమ్ డిసెంబర్ 25 ప్రభాతవార్త.



మదనపల్లె మండలం లో 4 వ తరగతి విద్యార్థిని మిద్దిమీద ఆడుకుంటూ ఉండగా గురువారం విద్యుత్ షాక్ గురై తీవ్రంగా గాయపడింది. మదనపల్లి మండలంలోని బాబు కాలనీలో ఉంటున్న ఆనంద, శ్రావణి దంపతుల కుమార్తె రెడ్డి ప్రసన్న (10) అదే వీధిలోని నిర్మలమ్మ ఇంటిపై సహచర పిల్లలతో కలిసి ఆడుకుంటు ఉంది. అదే సమయంలో మిద్దె పై వేలాడుతున్న11కేవి విద్యుత్ వైర్లు రెడ్డి ప్రసన్నకు తగలడంతో విద్యుత్ ఘాతం కు గురై తీవ్రంగా గాయపడింది. స్థానికులు వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి, బాలిక పరిస్థితి విషమించడంతో వెంటనే తిరుపతి రియాకు వెళ్లాలని రెఫర్ చేశారు. కుటుంబీకులు బాలికను వెంటనే తిరుపతి రుయాకు తరలించారు. మదనపల్లె మండలంలో వరుస విద్యుత్ ప్రమాదాలు రోజు రోజుకు పెరిగి పోతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్

ముద్దనూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త:

మండలంలోని కొత్తపల్లి గ్రామ సమీపాన గురువారం ఐదు మంది వ్యక్తులు పేకాడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై మైనుద్దీన్ సిబ్బందితో కలిసి ఐదు మంది నువ్యక్తులు అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 52 పేక ముక్కలు మరియు 4,100రూపాయల నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎస్ ఐ. మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే ప్రజలు తమకు సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు.

## మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ముద్దనూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త



మండల పరిధిలోని క్రైస్తవలు చర్చిలలో గురువారం ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా క్రైస్తవ సోదరులు ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. చర్చిలను దీప కాంతులతో అలంకరించి మండల కేంద్రం లోని సిఎస్ఐ,సిఎస్ఐ(ఎస్పిజి)ఆర్ సిఎం చర్చిల్లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక ఎల్ ఎమ్ కాంపౌండ్ లోని సిఎస్ఐ చర్చిలో రెవరెండ్ డ్యానియేల్ క్రిస్మస్ పర్వదినం యొక్క ప్రాముఖ్యతను క్రైస్తవులకు భోదించారు. అనంతరం కేక్ కట్ చేసి క్రీస్తు చేసిన భోదనలు వివరించారు.ఈ కార్యక్రమంలో కమీటీ సభ్యులు ఏసుదాస్,యాకోబు,సువార్త,చంద్ర, కిరణ్, చిన్నారులు, యూత్, మహిళలు పాల్గొన్నారు.

## సౌమ్యనాథ స్వామి సన్నిధిలో ప్రభుత్వ విప్

నందలూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త :



జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సౌమ్యనాథ స్వామిని రైల్వే కోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ గురువారం దర్శించుకున్నారు. ఆయనతో పాటు కడప జిల్లా అన్నమయ్య అథారిటీ అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి వరలక్ష్మి కూడా స్వామివారిని దర్శించారు.అనంతరం ఆలయ పూజారులు స్వామివారి విశిష్టతను వివరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎద్దుల విజయసాగర్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ను శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో కూటమి నాయకులు మోడపోతుల రాము, చక్రాల సాయినాథ్, వంశీ, కొట్టే శ్రీహరి, గురువిగారి వాసు, ఉప్పు శెట్టి సుధీర్, గంగాధర్, గుండు సురేష్, జయ చంద్రారెడ్డి, అరుణ్, సుబ్బ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మను స్మృతి గ్రంథ ప్రతులను దహనం

పీలేరు డిసెంబర్ 25 ప్రభాతవార్త:



మనుస్మృతి మానవాళికి మరణ శాసనమని, మనిషిని మనిషిగా చూడని మను ధర్మ శాస్త్రం మాకొద్దంటూ మాల మహానాడు నాయకులు నినాదాలు చేశారు. మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ఆధ్వర్యంలో గురువారం పీలేరు మాల మహానాడు కార్యాలయంలో మనుస్మృతి గ్రంథ ప్రతులకు నిప్పు పెట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాట్లాడుతూ మనుస్మృతి, అంటరానితనం, వర్ణవ్యవస్థకు వ్యతిరేకంగా 1927 డిసెంబర్ 25న "డాక్టర్"బి.ఆర్. అంబేద్కర్ మనుస్మృతి ప్రతుల దహనం చేశారని, ఆధునిక మనువాదంలో శాశ్వతంగా ఈ దేశ ప్రజలను వుంచి, కుల కట్టుబాట్లను కట్టుదిట్టం చేశారన్నారు. ప్రస్తుత వ్యవస్థలోని అగ్రకులాలు అణగారిన కులాలను విద్యకు, సంపదకు, అధికారానికి దూరం చేస్తున్నాయన్నారు. కుల వ్యవస్థను, మనువాదాన్ని అంతం చేయకుండా పీడిత ప్రజలకు రాజ్యాధికారం సాధించుకోవడం అసాధ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పీలేరు మండల అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్, మాలమహానాడు పీలేరు మండల ప్రధాన కార్యదర్శి జెట్టి రాజశేఖర్, కార్యదర్శి మద్దెల బాల గంగాధర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తూరు చిరంజీవి, ప్రచార కార్యదర్శి తుమ్మల రవి కుమార్, సహాయ కార్యదర్శి అర్పింటి రెడప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఒకటో పట్టణ ఎస్ఐగా వెంకటేశ్వర్లు



మదనపల్లి క్రైమ్ డిసెంబర్ 25 ప్రభాతవార్త.

మదనపల్లి ఒకటో పట్టణ ఎస్సైగా ఏ వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాయచోటి విఆర్ లో ఉన్న వెంకటేశ్వర్లు మదనపల్లి వన్ టౌన్ కు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ, మదనపల్లె డిఎస్పి, అదేశాలతో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తే నేరాలను అరికట్టడం సులభం అవుతుందన్నారు.

## పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్‌ను సన్మానించిన రవీంద్రారెడ్డి

పోరుమామిళ్ల రూరల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:



పోరుమామిళ్ల మండలానికి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు నూతనంగా టిడిపి పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులైన సీతా వెంకటసుబ్బయ్యను బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన వారికి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, ఇంచార్జ్ రితీష్ రెడ్డిలు ఉన్నతమైన స్థానం కల్పిస్తారన్నారు. క్షేత్రస్థాయి నుండి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేయాలని కోరారు. ఇలాంటి పదవులు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, దమ్మనపల్లి సర్పంచ్ సురేంద్ర, తెలుగు యువత నాయకుడు సీతా బాలాజీ, శంకర్ రెడ్డి, మోలాలి, పుల్లయ్య, రామయ్య, రఘు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్పిజి చర్చిలో క్రిస్మస్ వేడుకలు

కలసపాడు, డిసెంబర్ 25 ప్రభాతవార్త:



లోకానికి వెలుగైన క్రీస్తు బాటలో మనం నడవాలని ప్రేమ శాంతి సమాధానం ఐకమత్యంతో సమాజం ముందుకు పోవాలని కలసపాడు ఎస్పిజీ చర్చి డినరీ చైర్మన్ రెవ మద్దెల ఆనంద్ కుమార్ ఉద్బోదించారు. కలసపాడు లోని పరిశుద్ధ పేతురు పరిశుద్ధ పౌలు చర్చిలో క్రిస్మస్ సంబరాల్లో భాగంగా రెవరెండ్ ఆనంద్ కుమార్ బైబిల్ వాక్య సందేశం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రేమ శాంతి సమాధానలే ఈ లోకాన్ని నడిపిస్తాయని లోక రక్షకుడైన ఏసుక్రీస్తు ఈ లోకంలో మనకు నేర్పిన మాదిరిగా జీవించాలని వివరించారు. ఆరాధన అయిన వెంటనే ఉపాధ్యాయుడు కారు. జె.ప్రవీణ్ కుమార్ పలువురు పేదలకి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఆశిష్ గాబ్రియల్ వినయదాస్ సైమన్ రత్నరాజు కమలాకర్ ప్రసన్న రాహుల్ యేసుదాస్ స్వామిపాదం విజయజ్యోతి దేవిడ్ రవి సుధాకర్ కేజే ప్రవీణ్ కుమార్ శ్రీనివాస్ పాల్ సంఘ సభ్యులు, స్త్రీల మైత్రి సభ్యులు రెవరెండ్ ఆర్థర్ ఇన్మన్ యూత్ పాల్గొన్నారు.

## పెద్దమండెం ఎస్సైగా శ్రావణి

పెద్దమండెం డిసెంబర్ 25 ప్రభాతవార్త



పెద్దమండెం ఎస్సైగా పి శ్రావణి గురువారం బాధ్యతలు చేపట్టారు ఇక్కడ ఉన్న ఎస్సై వెంకటేశ్వర్లు డిసిఆర్బి రాయచోటికి బదిలీపై వెళ్లారు కొత్తగా ట్రైనింగ్ తీసుకుని మొదటిసారిగా పెద్దమండెం ఎస్సైగా బాధ్యతలు చేపడుతున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో సమస్యలను సకాలంలో పరిష్కరించి ప్రజలకు అందుబాటులో ఉండి న్యాయం చేస్తామని ఆమె తెలిపారు అనంతరం ఉన్నత అధికారులైన సిఐని డీఎస్పీని కలవడానికి వెళ్లారు.

## గాలివీడు ఎస్ఐగా నరసింహారెడ్డి

గాలివీడు, డిసెంబర్ 25(ప్రభాతవార్త):



మండల నూతన ఎస్ఐగా జె.నరసింహారెడ్డి గురువారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు గాలివీడు పోలీస్‌స్టేషన్‌కు కొత్తగా నియమితులైన ఆయన ఎస్ఐగా విధులు చేపట్టారు. ఇప్పటి వరకు గాలివీడులో విధులు నిర్వహించిన ఎస్ఐ రామకృష్ణ రాజంపేటకు బదిలీపై వెళ్లారు. కొత్త ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పోలీసు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరసింహారెడ్డి మాట్లాడుతూ మండలంలో పేకాట, కోడిపందేలు తదితర అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచుతామని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి ప్రజలతో సమన్వయంతో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

రామసముద్రం డిసెంబర్25 ప్రభాతవార్త



మండలంలో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. క్రిస్టియన్ సోదర సోదరీ ప్రజలు నడుమ భారీ కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. క్రిస్టియన్ సోదర సోదరీమణులు, ప్రజలు విచ్చేసి శాంతి ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రకిరణ్ మాట్లాడుతూ దేవుని కుమారుడుగా యేసువు ప్రభువు జన్మించి ప్రజలను పాపాల నుంచికాపాడి సిలువుతో మరణం పొంది మరలా ప్రజలు కోసం జన్మించాడన్నారు. యేసు క్రీస్తు కృపతో అందరికి మంచి జరగాలని,శాంతి, కరుణ,దయ ఓర్పు వంటి సమాజ హిత లక్ష్మణా లను జీసస్ ప్రభోదించారని తెలిపారు. ప్రార్థన మందిరంలో సోమశేఖర్, నారాయణమ్మను చర్చ్ ఫాదర్ చంద్రకిరణ్ శాలువ కప్పి సన్మానం చేశారు.పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం పెద్దలకు, పిల్లలకు దుస్తులను పంపిణీ చేశారు. విందు ఏర్పాట్లు చేశారు. అలాగే మండలం లోని పెనుమోలు ప్రార్థన మందిరం, బేతస్త, బేతేలు సీయోన్ వందల ఏళ్ల నాటి చరిత్ర కలిగిన కర్ణాటక భార్డర్ లోని గూకుంట గ్రామంలో ఉన్న సాంటప్రాన్సిస్ క్లేవియర్ చర్చ్ లలో క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్నా డాక్టర్ చంద్రకిరణ్, జాన్ ఫాస్టర్,బ్రదర్ సోమశేఖర్, ప్రభాకిరణ్ యస్వంత్ కుమార్, శైలమ్మ,హరిత, చలపతి రామాంజులు తదితరులు పాల్గొన్నారు.

## దేవునికి ఇష్టులుగా జీవించడమే అసలైన క్రిస్మస్

కురబలకోట డిసెంబర్ 25 ప్రభాతవార్త.




దేవునికి ఇష్టులుగా జీవించడమే అసలైన క్రిస్మస్ క్రి అని హైదరాబాద్ హెబ్రోన్ దైవ సేవకులు స్టీఫెన్ పాల్ అన్నారు. క్రిస్మస్ అంటే ఆనందం. దేవుని ప్రేమకు తార్కానమని అన్నారు. మండలంలోని అంగళ్లు, కామూరి వారి పల్లి. భద్రయ్య గారి పల్లి, అరవిందపూర్, కమతపల్లి గ్రామాల్లో ఘనంగా భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు . అంగళ్లులోని సీయోను ప్రార్థన మందిరంలో హైదరాబాద్ కు చెందిన దైవ సేవకులు స్టీఫెన్ పాల్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ఇది పెద్ద పండుగని మానవ చరిత్రను మలుపు తిప్పిన రోజని దైవ కుమారుడు మానవుడిగా భూమిపై అడుగుపెట్టిన శుభదినం క్రిస్మస్ అని అన్నారు. ప్రేమ శాంతి కరుణ చమసహనం పరిశుద్ధత విశ్వాసం త్యాగం లాంటి సందేశాలను లోకానికి తెచ్చిన పవిత్ర పర్వదినం క్రీస్తు జననం ప్రపంచానికి పర్వదిన మనీ తెలిపారు. పాప విముక్తి లేనిదే దేవునికి ఎవరు దగ్గర కాలేరన్నారు. క్రిస్మస్ పురస్కరించుకొని చర్చిల వద్ద పండుగ శుభాకాంక్షలు తెలిపి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## దివి నుండి భువికి దిగిన మహనీయుడు..

సుండుపల్లి, డిసెంబర్ 25,ప్రభాతవార్త :



మండల పరిధిలోని ముదుంపాడు గ్రామం పింఛలో బెరాక ప్రార్థన మందిరమునకు వెళ్లడం జరిగిందని మండల టిడిపి అధ్యక్షుడు చప్పిడి. రమేష్ నాయుడు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ జాతి మనుగడ దారి తప్పుతున్న సమయంలో దివి నుండి భువికి దిగి వచ్చిన మహనీయుడు యేసుక్రీస్తు ప్రభువు అనియు,ఆ మహనీయుని జన్మదినమే ఈ పర్వ దినమనీయు యేసుక్రీస్తు అందించిన ప్రేమ, కరుణ, దయ ఇవన్నీ మానవ మనుగడకు ఎంతో దోహద పడతాయని తెలియజేసారు. యేసుక్రీస్తు జన్మదిన ము ఒక ప్రాంతానికి ఒక వర్గానికి సంబందించిన నది కాదని ప్రపంచం మొతం జరుపుకొనే పండుగ అని పాస్టర్ నిరంజన్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు టిడిపి నా యకులు భక్తులు పాల్గొన్నారు.

## యాదవాపురం రోడ్డుకు మరమ్మతులు

పెండ్లిమర్రి, డిసెంబరు 25, ప్రభాతవార్త:



కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి ఆదేశాల మేరకు పెండ్లిమర్రి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు సాంబశివారెడ్డి యాదవాపురం రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. యాదవాపురం, పెండ్లిమర్రి వరకు గుంతలు ఎక్కువ పడడంతో ఆ గుంతలకు మరమ్మతులు చేపట్టారు. వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడడంతో సాంబశివారెడ్డి చొరవతో ఆ గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. దీంతో గ్రామస్థులు, ప్రయాణికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో న్యాయం

రాయచోటి టౌన్ డిసెంబర్ 25 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం ఎగువ అబ్బవరం గ్రామం ఇంటి స్థలం విషయంలో తలెత్తిన వివాదం క్రిమినల్ కేసుల వరకు వెళ్లిన నేపథ్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా కలెక్టర్ దృష్టికి విషయం తీసుకెళ్లడం జరిగింది. దీనిపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి రాయచోటి తహసీల్దార్ నరసింహకి ఆదేశాలు ఇవ్వగా, తహసీల్దార్ సమస్యను సమర్థవంతంగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేశారు. ప్రజా సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరిస్తూ ప్రజలలో నమ్మకం పెంచుతున్న జిల్లా కలెక్టర్ కి, తహసీల్దార్ నరసింహకి, కృతజ్ఞతలు తెలియజేసారు.

## మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

కలికిరి, డిసెంబరు 25, ప్రభాతవార్త:

పీలేరులో ఈ నెల 30వ తేదీ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ నిర్వహించనున్న మెగా జాబ్‌మేళా పీలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పీలేరులోని సీఎన్ఆర్ డిగ్రీ కాలేజీలో మెగా జాబ్ మేళా జరుగుతుందన్నారు. ఈ జాబ్‌మేళాకు సుమారు 10 కంపెనీల యజమానులు హాజరవుతారని ఈ జాబ్ మేళాలో 500 ఉద్యోగాలు నిరుద్యోగులకు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా సీఎం నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కలికిరి, డిసెంబరు 25, ప్రభాతవార్త:

మండలంలో గురువారం క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండగ సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఉదయమే చర్చీలలో ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు. దీంతో పండగ విజయవంతం జరిగింది.

## క్రైస్తవుల జీవితాలలో ఆనందం వెల్లివిరియాలి

### ఆర్టీసి డిపోల గౌరవ అధ్యక్షులు నాగూర్‌వలి

మదనపల్లె, డిసెంబర్ 25 ప్రభాతవార్త :



ప్రేమ, శాంతి కరుణలకు ప్రతీక క్రిస్మస్ పర్వదినమని క్రైస్తవుల జీవితాలలో ఆనందం వెల్లివిరియాలని ఆర్టీసి వన్, టూ డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు నాగూర్‌వలి(షోఆప్‌శీనా) పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గం ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. బెత్లహం నగరం, పశువుల పాకలో జన్మించి ప్రపం మానవాళి ముక్తిమార్గం నేర్పిన కారణజన్ముడు ఏసుప్రభువని కొనియాడారు. బైబిల్ గ్రంథం రచించి ప్రపం సౌభ్రాతత్వానికి బాటలు వేశారన్నారు. జీసస్ చూపిన సన్మార్గంలో అందరూ నడవాలని సూచించారు. భారతదేశంలో అన్ని మతాల వారు కలసి పర్వదినాలు జరుపుకోవడం ఆనవాయితీ అని తద్వారా మతసామరస్యంలో ప్రపంచానికి అదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. జీసస్ కృపాకటాక్షాలతో క్రైస్తవుల ఇంట సంతోషం నిండాలని ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఏసుప్రభువు ఆశీస్సులతో కూటమి పాలనలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సారథ్యంలో మదనపల్లె నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడవాలని కోరకుటున్నట్లు ఆయన వెల్లడించారు.

## టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడిగా పూస మోహన్ రెడ్డి

కురబలకోట డిసెంబర్ 25 ప్రభాత వార్త.



టిడిపి రాజంపేట పార్లమెంటరీ జిల్లా ఉపాధ్యక్షుడిగా పూస మోహన్ రెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు నియామక ఉత్తర్వులు అందజేశారు. పూస మోహన్‌రెడ్డి కురబలకోట మండలంలోని పిచ్చలవాండ్లపల్లె గ్రామం. కార్యకర్తగా గ్రామస్థా యిలో పార్టీ పటిష్టతకు కృషి చేశారు. ఈయన పార్టీకి చేసిన సేవలను గుర్తించి 2022లో రాజంపేట పార్లమెంటరీ కార్యదర్శిగా నియమించారు. ప్రస్తుతం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఈ పదవిని తనకు అధిష్టానం కట్టబెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## రసాయన శాస్త్ర విభాగంలో డాక్టరేట్

**తొండూరు డిసెంబర్ 25 ప్రభాతవార్త :**



మండలంలోని ఊడవగండ్ల గ్రామానికి చెందిన సిరిగిరెడ్డి రామమోహన రెడ్డికి యోగివేమన యూనివర్సిటీ డాక్టరేట్ (పీహెచ్‌డీ) డిగ్రీని ప్రదానం చేసింది. రసాయన శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.సి. గంగిరెడ్డి పర్యవేక్షణలో డెవలప్మెంట్ ఆఫ్ గ్రీన్ సింథటిక్ మెథడాలజీ అండ్ ఆప్టో-ఎలక్ట్రానిక్ ప్రాపర్టీస్" అంశంపై ఆయన పరిశోధన నిర్వహించారు. పర్యావరణ హిత పరిశోధనలపై ఆరు పత్రాలు ప్రతిష్ఠాత్మక జర్నల్లో ప్రచురించడమూ విశేషం. ప్రస్తుతం అన్నమయ్య జిల్లా ఒబులవారిపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్న ఆయన విజయంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా క్రిస్మస్ సంబరాలు



**పీలేరు డిసెంబర్ 25 ప్రభాతవార్త:**

పట్టణంలో క్రిస్మస్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా గురువారం పట్టణంలోని అన్ని క్రైస్తవ చర్చీలు, ప్రార్థనా మందిరాల్లో బుధవారం రాత్రి నుంచి జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చీల పాస్టర్లు, ప్రార్థన మందిరాల నిర్వాహకులు ఏసుక్రీస్తు జననం గురించి, క్రిస్మస్ పండుగ ప్రాధాన్యత గురించి భక్తులకు వివరించారు. క్రైస్తవ సోదర, సోదరీమణులు తమ పిల్లలతో సహా ఈ ప్రత్యేక ప్రార్థనలకు హాజరై పాస్టర్లు ఇచ్చిన సందేశాలను అత్యంత భక్తి శద్ధలతో విన్నారు. గురువారం జరిగిన ప్రత్యేక ప్రార్థనల అనంతరం మధ్యాహ్నం చర్చీలు, ప్రార్థనా మందిరాల్లో ఏర్పాటు చేసుకున్న విందు భోజన కార్యక్రమాల్లో అందరూ పాల్గొన్నారు. పీలేరు పట్టణంలోని తిరుపతి రోడ్డులో ఉన్న దావీదుపురం ఇమ్మానుయేలు చర్చిలో పాస్టర్ సిఈ జోసఫ్ కుమార్తె సి. హెలెన్ ప్రశాంతి, సెయింట్ జాన్స్ పాల్ లూథరన్ చర్చ్ పాస్టర్ సుందర్ రావు, ఇతర ప్రార్థన మందిరాల పాస్టర్లు డానియల్ క్రైస్తవ సోదర, సోదరీమణులు, వారి పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని జీసస్ జన్మదిన వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇమ్మానుయేలు చర్చ్ లో బట్టలు, పండ్లు, భోజనం పంపిణీ, ఇతర సేవా కార్యక్రమాలు చేశారు. చిన్నారుల నృత్యాలు, శాంటాక్లాస్ తాతల వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు విల్సన్, హేమావతి, సహాయకులు కుమార్, చందు, ఇమాన్యుల్, తేజోవతి, సంపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిసమస్ వేడుకలు

### జేసిఎం చర్చిలో పాల్గొన్న ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

**మదనపల్లె, డిసెంబర్ 25 ప్రభాతవార్త :**

క్రిసమస్ వేడుకలు గురువారం పట్టణంలో వైభవంగా నిర్వహించారు. సిఎస్ఐ జేసిఎం చర్చి, ఆరోగ్యవరంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. జేసిఎం చర్చిలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పాల్గొని క్రైస్తవులకు ప్రత్యేక సందేశాన్ని ఇచ్చారు. క్రైస్తవులకు క్రిసమస్ జన్మదినం ఎంతో పవిత్రమైందన్నారు. వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్, వివిధ పార్టీల నాయకులు ఆరోగ్యవరం, జేసిఎం చర్చిలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ రోజున జరిగే క్రిస్మస్ వేడుకలను అందరూ కలసిమెలసిగా జరుపుకొని అనునిత్యం క్రైస్తవ సేవలో తరించడం సంతోషమన్నారు. క్రైస్తవ ప్రార్థనలు జరిపి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కొనియాడారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులుకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. గతంలో నియోజకవర్గ ప్రజలకు క్రిష్టియన్ మిషనరీల ద్వారా ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు క్రైస్తవ సోదరులు పుష్పగుచ్ఛం అందచేసి శాలువతో సన్మానించారు. అనంతరం చర్చిఫాదర్, క్రైస్తవ సోదరులు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇతర రాజకీయ పార్టీల నాయకులు జేసిఎం చర్చిలో పాల్గొని ప్రార్థనలు చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్యవరంలో పార్థనలు చేశారు. చర్చిలన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి క్రిసమస్ వేడుకలను జరిపారు. ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా క్రైస్తవులు పండుగను ఘనంగా నిర్వహించారు.

## తిరుమలకు వెంకన్న భక్తులు పాదయాత్ర



**రామసముద్రం డిసెంబర్ 25 ప్రభాతవార్త**

మండలంలోని ఊలపాడు గ్రామ పంచాయతీ నరసాపురం గ్రామప్రజలు కలియుగ శ్రీ వైకుంఠ నాథ శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం సుమారు 500 మంది భక్తులు గురువారం తిరుమల కొండకు పాదయాత్ర చేస్తూ గోవిందా గోవిందా అంటూ నామ స్మరణలతో 30వ తేదిన వైకుంఠ ఏకాదశి రోజున తిరుల తిరుపతి వెంకన్న దర్శనం కోసం బయలుదేరారు. స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఇరుముడి కట్టుకుని తిరుమలకువెళ్లి వైకుంఠ ఏకాదశి పర్వదినం రోజున స్వామివారిని దర్శనం చేసుకుని ముడుపులు చెల్లిస్తామని వారు తెలిపారు. నరసాపురం గ్రామస్తులు, పెద్దలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశి సందర్భంగా మాగ్రామం నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు వెంకన్నను దర్శించుకోవడం ఆనవాయితీ వస్తున్నట్లు చెప్పారు. గ్రామస్థులు పాదయాత్ర చేస్తున్నా మాకు పలు వాహనాల్లో వెళ్లి అక్కడక్కడా మాకు భోజనాలు ఏర్పాట్లు చేస్తారని వారు తెలిపారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడి అమానుషం

**బద్వేలు అర్బన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**



బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడి అమానుష మని పట్టణ ఆవాజ్ కమిటి జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా, పట్టణ అధ్యక్షులు అబ్దుల్‌సత్తార్‌లు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆవాజ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో మైనార్టీ హిందువులపై దాడి అమానుషమన్నారు. ఆ దేశస్తులు అమాయక మైనార్టీ హిందువులపై మహమ్మద్ ప్రవక్తను దూషించాడనే నెపంతో చెట్టుకు కట్టేసి మరణించేతవరకు కొట్టడం దుర్మార్గ చర్య అన్నారు. అలాగే అతని శవాన్ని బంగ్లాదేశ్ తీసుకువచ్చిన సమయంలో అక్కడ చేసిన దారుడలలో పలువురు హిందువులు గాయపడ్డారని, దీనిని భారతప్రధాని మోడీ ప్రశ్నించకపోవడం దుర్మార్గమున్నారు. ఇప్పటికైనా బంగ్లాదేశ్ ప్రభుత్వ ఆధిపతితో చర్చించి ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు ఖాజాగౌస్, రసూల్, దావూద్, ప్రభాస్, అబ్దుల్లా పాల్గొన్నారు.

# హిందువుల ఐక్యతతోనే సనాతన ధర్మ పరిరక్షణ

**గాలివీడు, డిసెంబర్ 25(ప్రభాతవార్త):**



భారతీయ సనాతన సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శమని, హిందువులంతా ఐక్యతతో ఉండి సనాతన హైందవ ధర్మ పరిరక్షణకు కట్టుబడి నిలవాలని ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌నాయుడు పిలుపునిచ్చారు. గాలివీడు పట్టణంలో గురువారం హిందూ సమ్మేళన సమితి కన్వీనర్ గొట్లమిట్ట శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాలివీటి గంగమ్మ ఆలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర బస్టాండ్, హైస్కూల్, గేటు కూడలి మీదుగా రామాలయం వద్దకు చేరుకుని అక్కడ జరిగిన బహిరంగసభలో హిందూ సోదరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, సత్యం స్వామి మాట్లాడుతూ హిందూ ధర్మం, సంస్కృతి, సమాజంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ధార్మిక కోణంలో సంపూర్ణ అవగాహన అవసరమని, భవిష్యత్ కార్యక్రమాల ద్వారా హిందూ ఐక్యతను, ఉనికిని మరింత బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. భారతదేశానికి సర్వ మానవ సౌభ్రాతృత్వాన్ని ప్రపంచానికి అందించే శక్తి ఉందని, దేశాన్ని విశ్వగురు స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని వక్తలు పిలుపునిచ్చారు. భారతీయ ధర్మం ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలని ఆకాంక్షించారు. చివరగా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా శాంతి మంత్రంతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారికి భోజనవసతి కల్పించారు.

## హిందూ సమ్మేళనం





**చిన్నమండెం డిశంబర్ 25 ప్రభాతవార్త:**

మండలంలోని కేశాపురం గ్రామం రెడ్డి వారి పల్లి దగ్గర గురువారం హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ చిదానందగిరి స్వామి పాల్గొని ప్రసంగించారు. స్వామి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచంలో అన్నిటికన్నా చాలా గొప్పవని, భారతీయ వస్త్రధారణ భారతీయ శాస్త్ర పురాణాలు గొప్పదనం తెలుసుకొని విదేశీయులు కూడా వాటిని అనుసరిస్తున్నారని కావున మనం కూడా మన హైందవ సనాతన సాంప్రదాయాలని తిరిగి అలవాటు చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం ప్రధానవక్త భాను ప్రకాష్ మాట్లాడుతూ భారతీయులు దేశభక్తి ధర్మ నిష్ట కలిగి ఉంటూ జీవితాన్ని క్రమశిక్షణతో గడుపుతూ క్రమశిక్షణ కలిగిన భారత ప్రజలుగా తయారవ్వాలని భారతదేశాన్ని విశ్వ గురువుగా తయారు చేయాలని ఇందుకు ప్రతి ఒక్క భారతీయుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దయత్తున హిందువులు పాల్గొన్నారు. హిందూ సమ్మేళన నిర్వాకులు అందరికీ భోజన వసతి కల్పించారు.

## వైకుంఠ ఏకదశకి ఉత్తర ద్వారం దర్శనం కల్పిస్తాం

### దేవస్థానం ఛైర్మన్ పివి రమణ



**వేంపల్లె: డిసెంబర్ 25 ప్రభాతవార్త**

వృషబాచలేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో వైకుంఠ ఏకదశి నాడు భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తున్నట్లు వృషబాచలేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ పివి రమణ పేర్కొన్నారు. గురువారం స్థానిక దేవస్థానం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 30 తేది మంగళవారం వైకుంఠం ఏకదశి సంధర్భంగా దేవస్థానంకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వేంపల్లెలోని పాపాఘ్ని నది అవతల గట్టున ఉన్న ఎద్దుల కొండపై, నాలుగు రోడ్ల కూడలి సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకదశికి సంబంధించిన ఉత్తర ద్వారం దర్శనం కల్పించేందుకు తగు ఏర్పాట్లు చేయడం జరిగిందని చెప్పారు. వైకుంఠ ఏకదశి నాడు ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించడంతో పాటు తీర్ధ ప్రసాదాలు కూడ దేవస్థానం తరుపున పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో వస్తారు కాబట్టి రెండు ఆలయాల వద్ద కూడ సిఐ సహకారంతో పోలీసు బందోబస్తు కూడ ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. రెండు ఆలయాలకు ప్రత్యేక ఆలకరణ చేయడంతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహాలకు పూలతో ప్రత్యేక ఆలకరణ చేయడం జరుగుతుందని చెప్పారు. తెల్లవారుజామున 4 గంటల నుండి ఉత్తర ద్వారం దర్శనం ఉంటుందని చెప్పారు. ఎద్దుల కొండ పైకి వెళ్లి భక్తులకు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, మైయిన్ బజార్ లోని శ్రీవీరాంజనీయ స్వామి ఆలయం వద్ద నుండి ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. జనవరి 1వ తేదీన ఎద్దుల కొండపైన ప్రతి ఎడాది లాగే ప్రత్యేక పూజాలు, కళ్యాణ ఉత్సాహం, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వైకుంఠ ఏకదశి నాడు మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కటాక్షం పొందాలని కోరారు. వృషబాచలేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కోసం టిటిడి ద్వారా నిధులు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకోవడం జరిగిందని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో ఆలయ ఇఒ హనుమంతరావు, పాలక మండలి సభ్యులు శేషగిరి, సునీల్, వరాలు, ఆలయ సిబ్బంది దాసిరెడ్డి, సుధాకర్, ప్రసాద్ లు పాల్గొన్నారు.

## క్రైమ్ సైబర్ నేరాలుపై ప్రజలకు అవగాహన



**రామసముద్రం డిసెంబర్ 25 ప్రభాతవార్త**

మండలం లోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ మట్లవారిపల్లె గ్రామంలో క్రైమ్, సైబర్ నేరాలపై ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం క్రైమ్, సైబర్ నేరాలపై మట్లవారిపల్లె ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శక్తి టీమ్ పోలీస్ మణికంఠ మాట్లాడుతూ క్రైమ్ సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ, డి ఎస్పీ సీఐ ఆదేశాలు మేరకు గురువారం గ్రామంలో పర్యటించి గ్రామస్థులతో నేరుగా ముచ్చటించి వివిధ నేరాలపై భద్రత ప్రమాణాలపై గురించి ప్రజలకు క్లుప్తంగా వివరించారు. సైబర్ నేరగాళ్లు ప్రజలను ఎదోవిధంగా మోసాలు చేస్తూ డబ్బులు దోచుకుంటున్నారన్నారు. వీరి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరచిత వ్యక్తులు కాల్ చేసి మీకు ఓటిపి వస్తుందని మీరు చెప్పాలని అని అడుగుతారని మీరు ఓటిపి నంబర్ చెప్పకండి అని ప్రజలకు తెలియజేసారు. మీ గ్రామంలో ఎవ్వరైనా అపరిచితులు సంచారం చేయడం, దోపిడీకి చేయడానికి ఆస్కారం ఉంటుందని అటువంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మీపిల్లలపై ప్రత్యేక ద్రుష్టి పెట్టాలని వారికి తెలియజేసారు. ఫోన్ లో ఏమి చూస్తున్నారని ఒక కన్ను పెట్టాలన్నారు. మీకు ఎవ్వరిపైన సందేహం కలిగితే పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో శక్తి టీమ్ కానిస్టేబుల్ మణికంఠ, ఉమెన్ కానిస్టేబుల్ వీణాకుమారి, కానిస్టేబుల్ శ్రీనివాసులు, కిరణ్ యాదవ్ మాజీ సర్పంచ్ రైస్ మిల్ వెంకటరమణారెడ్డి, దేవన్న సిపిఐ నాగప్ప, గోవింద్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వీరారెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పించిన అధికారులు

**బద్వేలు, డిసెంబరు 25 ప్రభాతవార్త :**



దివంగత మంత్రి వీరారెడ్డి 25వ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని వీరారెడ్డి ఘాట్ వద్ద ఆర్డీవో చంద్రమోహన్, బద్వేలు, గోపవరం తహశీల్దార్లు ఉదయభాస్కర్ రాజు, త్రిభువన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి లతో పాటు పలువురు పాల్గొని నివాళులర్పించి ఆయన సేవలనుకొనియాడారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**ప్రొద్దుటూరు డిసెంబర్ 25 ప్రభాతవార్త**

ప్రొద్దుటూరుకు చెందిన వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా గత 100 సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్న క్రిస్మస్ పండుగ రోజున క్రిస్మస్ ట్రీ ని రామాపురం చర్చికి సమర్పించారు ఈ సందర్భంగా పోరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సందర్భంగా గత 100 సంవత్సరాలపై నుండి వస్తున్న ఆనవాయతి ప్రకారము ప్రొద్దుటూరు మండలం కొత్తపేట గ్రామంలోని మా మామగారైన గుద్దేటి రామసుబ్బారెడ్డి ఇంటి వద్ద నుండి క్రిస్మస్ ట్రీని రామాపురం గ్రామంలో గల చర్చి వద్దకు గ్రామ పెద్దలు వచ్చి తీసుకు వెళతారన్నారు. క్రిస్మస్ పండగ పురస్కరించుకొని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రొద్దుటూరు పట్టణ క్రిస్టియన్ సోదరులకు సోదరీమణులకు ముఖ్యంగా రామాపురం గ్రామంలోని క్రైస్తవ సోదర సోదరీమణులకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రతి సంవత్సరం పాల్గొంటున్న మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు వెలవలి శేఖర్ రెడ్డి, కాకర్ల నాగ శేషా రెడ్డి, రంగారెడ్డి, గోన ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కొత్తపేట శ్రీను, పాతకోట బలరాం రెడ్డి, గోపిరెడ్డి రమణయ్య, రామాపురం గ్రామం వైఎస్ఆర్సిపి నాయకులు యాకోబు, మరియు చర్చి సంఘ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

### రాజంపేట నేతలకు

## పార్లమెంట్ కమిటీలో కీలక పదవులు

**రాజంపేట, డిసెంబర్25 ప్రభాతవార్త**





తెలుగుదేశం పార్టీ ప్రకటించిన పార్లమెంట్ నియోజకవర్గ పదవుల్లో రాజంపేట నేతలకు కీలక పదవులు దక్కాయి. రాజంపేటకి చెందిన దొంతం శివప్రసాద్ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం అధికార ప్రతినిధిగా నియమించారు. పార్లమెంటు ఎన్నిక కార్యదర్శిగా మున్సిపల్ కౌన్సిలర్ గుగ్గిళ్ళ వసంత నియమితులయ్యారు. అలాగే పార్టీ పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శిగా షేక్ కరీం ఎంపికయ్యారు. అధికార ప్రతినిధిగా ఎన్నికైన దొంతం శివప్రసాద్ మాట్లాడుతూ పార్టీ తనకు అప్పగించిన పనిని అంకితభావంతో నిర్వర్తిస్తానన్నారు. తనపై నమ్మకాన్ని ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ కోసం పని చేస్తానన్నారు. తనకు బాధ్యత అప్పగించిన పార్టీ అధినాయకత్వానికి,రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుకు శివప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎక్కడబడితే అక్కడ చెత్తను డంపు చేయవద్దు

**వేంపల్లె :డిసెంబర్ 25:(ప్రభాత వార్త)**



వేంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఎక్కడపడితే అక్కడ చెత్తను డంపు చేయవద్దని మాజీ ఇంచార్జ్ సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల గ్రామపంచాయతీ పరిధిలో సేకరిస్తున్న సిబ్బంది చెత్తను డంపింగ్ యార్డులో కాకుండా జగనన్న కాలనీ పక్కన డంపింగ్ చేస్తున్నారని కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆయన స్పందించి పంచాయతీ ఈవో నాగభూషణ్‌రెడ్డితో మాట్లాడి డంపింగ్ యార్డ్ లోనే చెత్తను వదలాలని కోరారు. డంపింగ్ యార్డ్‌కు దారి సౌకర్యం లేక వేరేచోట వదలాల్సి వచ్చిందని సిబ్బంది తెలిపారు. అందుకు ఆయన దారి సమస్యను పరిశీలించి తన సొంత నిధులతో జెసిబి ని తీసుకొచ్చి దారికి గుంతలు పూడ్చి సౌకర్యం చేస్తున్నారు. నేటి నుంచి డంపింగ్ యార్డ్ లోనే చెత్తను వేయాలని సిబ్బందికి సూచించారు.

## భూపేష్ రెడ్డి పర్యటన

**బద్వేల్ అర్బన్, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడి హోదాలో తొలిసారిగా బద్వేలు పట్టణంలో పర్యటించిన చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, కడప డిసీసీ బ్యాంక్ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డిని కడప డిసీసీ బ్యాంక్ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శాలువా, గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సూర్యనారాయణరెడ్డి ఏర్పాటు చేసిన తేనేటి విందులో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భూపేష్ రెడ్డి, నెల్లూరు డిసీసీ బ్యాంక్ ఛైర్మన్ ధనుంజయ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### హిందూ వారసత్వ చట్టం-1956

## షెడ్యూల్డ్ తెగలకు వర్తించదు

(సుప్రీం కోర్టు పునరుద్ఘాటనతో కూడిన తీర్పు)

**బద్వేలు లీగల్, డిశంబరు 25 ప్రభాతవార్త:**

హిందూ వారసత్వ చట్టం-1956 షెడ్యూల్డ్ తెగల వారికి వర్తించదని భారత అత్యున్నత న్యాయ స్థానం పునరుద్ఘాటించింది. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలలో ఆడ బిడ్డలు హిందూ వారసత్వ చట్ట ప్రకారం ఆస్తిని వారసత్వంగా పొందుతారని, గిరిజన ఆచారాల ప్రకారం కాదని హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు జారీ చేసిన ఆదేశాన్ని జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం కొట్టివేస్తూ ఈ ఆదేశం హిందూ వారసత్వ చట్టంలోని సెక్షన్-2(2) కు విరుద్ధంగా ఉందని సుప్రీం కోర్టు ఈ సందర్భంగా అభిప్రాయపడింది. "చట్టంలోని సెక్షన్-2(2) ప్రకారం కేంద్ర ప్రభుత్వం అధికారిక గెజిట్ నోటిఫికేషన్ ద్వారా వేరే విధంగా నిర్దేశిస్తే గానీ తప్ప రాజ్యాంగంలోని ఆర్టికల్-366 నందలి క్లాజ్-25 నిర్వచనం ప్రకారం షెడ్యూల్డ్ తెగలుగా గుర్తించబడే వారికి ఈ చట్టంలోని ఏ నియమము వర్తించదు." అని ధర్మాసనం సుస్పష్టం చేసింది. హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు 2015 లో ఇచ్చిన తీర్పుపై ఈ అప్పీలు దాఖలు కాగా రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లోని ఆడ బిడ్డలు "సామాజిక దురన్యాయం, దోపిడీకి" గురి కాకుండా నిరోధించాలంటే గిరిజనుల ఆచారాల కన్నా హిందూ వారసత్వ చట్టం అమలు చేయడమే మంచిదని పేర్కొన్నది. హైకోర్టు తీర్పులోని 63వ పేరాలో ఉన్న ఈ విస్తృత స్థాయి ఆదేశం తన ముందు ప్రవేశపెట్టబడిన అంశాలలో లేదా వాదించబడిన ప్రశ్నలలో భాగం కాదని, అందు వల్ల దానిపై ఏలాంటి ఆదేశాలు జారీ చేయడం లేదని సుప్రీం కోర్టు పేర్కొనింది. తిరిత్ కుమార్ ఎదిరి దాదూరామ్ 2024వ సంవత్సరం వ్యాజ్యములో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులో షెడ్యూలు తెగల సభ్యులను హిందూ వారసత్వ చట్టం పరిధి నుండి స్పష్టంగా మినహాయించారని ధర్మాసనం పునరుద్ఘాటించింది. "హిందూ వారసత్వ చట్టం-1956 లోని సెక్షన్-2 లోని నిబంధనల దృష్ట్యా హైకోర్టు అటువంటి ఆదేశాలను జారీ చేసి ఉండకూడదు." అని కోర్టు వ్యాఖ్యానించింది. తిరిత్ కుమార్ కేసులో హిందూ వారసత్వ చట్టాన్ని షెడ్యూలు తెగలకు విస్తరించాలని పార్లమెంటును సుప్రీం కోర్టు కోరింది. అదే విధంగా కమలా నేతి ఎదిరి ఎల్.ఎ.ఒ 2023 సం॥రం॥పు కేసులో సుప్రీం కోర్టు "కేంద్ర ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించాల్సిన సమయం ఆసన్నమైందని, అవసరమైతే హిందూ వారసత్వ చట్టం నిబంధనలను సవరించాలి." అని కూడా పేర్కొంటూ తే.08.10.2025 దీన తీర్పును వెలువరించింది. (శీర్షిక నవాంగ్ మరియు మరొకరు ఎదిరి బహదూర్ మరియు ఇతరులు, సివిల్ అప్పీలు నెం.4980/2017)

## శభాష్ ఎన్‌సిసి క్యాడేట్ లాస్య ప్రియ



**కురబలకోట డిసెంబర్ 25 ప్రభాతవార్త**

కురబలకోట మండలం అంగళ్లకు సమీపాన ఉన్న మీట్స్ యూనివర్సిటీ బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎన్సిసి క్యాడెట్ ఆర్ .లాస్య ఎన్సీసీలో అసాధారణ ప్రతిభ కనబరిచిందని యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. ఆ విద్యార్థి ఉత్తరఖండ్ లోని నెహ్రూ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మోంటెన్ ఇంజనీరింగ్ శిక్షణా కేంద్రంలో నిర్వహించిన నేషనల్ లెవెల్ అడ్వెంజర్ మరియు మోంటెనీరింగ్ క్యాంపును విజయవంతంగా పూర్తి చేసిందనిఆయన తెలిపారు. అక్కడ ఈ శిక్షణలో వివిధ యూనివర్సిటీలకు చెందిన ఎన్సిసి క్యాడేట్స్ పాల్గొనగా అందులో మీట్స్ కు చెందిన విద్యార్థిని పాల్గొనడం గర్వకారణమని తెలిపారు. ఈ ఈ శిక్షణలో పర్వతారోహణ, రాక్ క్లైమ్బింగ్, ట్రాకింగ్ వంటి కఠిన శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రకృతి సవాళ్లను ఎదుర్కొంటూ జట్టు భావనతో పనిచేయడం దేశ సేవకు సిద్ధమవడం వంటి విలువలు ఏర్పడతాయని తెలిపారు. ప్రతిభ చూపిన ఎన్సిసి క్యాడెట్ లాస్య ప్రియను యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ .ఎన్ .విజయభాస్కర్ చౌదరి ,ప్రో ఛాన్సలర్ ద్వారకనాథ్, కీర్తి నాదెళ్ల లు అభినందించారు.

## శాశ్వత నిత్య అన్నదానానికి విరాళం

**బ్రహ్మంగారిమఠం డిసెంబర్ 25 ప్రభాతవార్త**



భూత భవిష్యత్ వర్తమాన కాల జ్ఞానాన్నీ రచించిన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు జరిగేది జరగబోయేది జనులను జాగృతి పరచి, తన మహిమలు ద్వారా తెలిజేసిన గొప్ప మహిమాన్వితుడు శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి స్వామి వారు కందిమల్లాయపల్లెలో వైశాఖ శుద్ద దశమినాడు సజీవ సమాధి నిష్ఠ వహించారు. దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఆధ్వర్యంలో మేనేజర్ ఈశ్వరయ్య చారి పర్యవేక్షణలో బ్రహ్మంగారి నిత్యాన్నదానమునకు నెల్లూరు జిల్లా ఆత్మకూరు వాస్తవ్యులు కీర్తిశేషులు గుమ్మినేని మునికృష్ణయ్య,వీరి ధర్మపత్ని కీర్తిశేషులు అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థం వీరి కుమారుడు గుమ్మినేని రామకృష్ణయ్య వీరి ధర్మపత్ని రమాదేవి 1,08000 ఒక లక్షా ఎనిమిది వేల రూపాయలు విరాళంను దేవస్థానం సిబ్బంది రాజ, కిరణ్‌కు నగదును అందజే యడం మాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.

## వాజ్‌పాయి దేశానికి ఒక దిక్సూచి



నివాళులర్పిస్తున్న దృశ్యం

**మదనపల్లె, డిసెంబర్ 25 ప్రభాతవార్త :**

భారత రత్న మాజీ ప్రధానమంత్రి దివంగత అటల్‌బిహార్ వాజ్‌పాయ్ జయంతిని గురువారం పట్టణంలో ఘనంగా నిరవహించారు. స్థానిక అన్నమయ్య సర్కిల్‌లోని వాజ్‌పాయి విగ్రహానికి పూలమాలలు వేసి కార్యకర్తలందరూ నివాళులర్పించారు. వాజ్‌పాయి శత జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో అటల్‌స్మృతి సమ్మేళనం పేరుతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వాజ్‌పాయి చేసిన అభివృద్ధి, దేశానికి చేసిన సేవలపై మాట్లాడారు. ఈ సమావేశాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులి నరేంద్రకుమార్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల క్రిష్ణమూర్తి, డాక్టర్ అంజతుల్లాఖాన్, బర్నేపల్లి రవికుమార్, నారదరెడ్డి, ఇల్లస్వామినాయక్, వెంకటరమణారెడ్డి, కిరణ్ కుమార్, సునీల్‌రెడ్డి, పూల నాగరాజు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.